రిజిష్టరు నెం. యం. 3282 | విడిప్రతిక అణా | రిజిష్టరు యర్. నెం. 45.

గోలకొండపత్రిక

౧౦౨౭౬౬

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | డిసెంబరు ౩౧ వ తేది ౧౯౩౬ గురువారము | అర్ధ సం॥ చందా ౩

సంపుటము ౧౧ | త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౬౫

షా ౭ ౧౩౫౫ = శ్రీధాతసం॥ మార్గశిర బ॥ ౮ గురువారము = ౨౦ బహమన్ ౧౩౪౬ ఫ

మూడవ రోజు

(౧౯ ౩-౧౨-౧౯౩౬ ఫ)

ఉదయ సమావేశము

[స్వకీయ విలేఖరి]

[నేటి ఉదయము ౭½ గం అనుండి ౧౦-౧౫ గంటలవరకు వ్యాయామపోటీలు జరిగెను ఆందు నాయకుల పరీకపోటీలో శ్రీయుతులు బూర్గుల రామకృష్ణారావు బి ఏ ఎల్ ఎల్ బి (హైకోర్టువకీలు, హైదరాబాదు), ఆదిరాజు వీరభద్రరావు (నాదర్గాటు హైస్కూలు తెలుగుపండితులు) వడ్లకొండనరసింహారావు బొజ్జం నరసింలు పులిజాల రంగారావు (హైకోర్టువకీలు నల్లగొండ) గాన్ల సాగాని బొజ్జం నరసింలుగారు మొదటిబహుమతికిని, పులిజాల రంగారావు గారు రెండవబహుమతికిని అర్హులైరి

ఇట్లే మైలుపరుగు పోటీ మున్నగునవియు జరిగెను వాటిలో పాల్గొన్నవారల పేర్లను బహుమతులకు అర్హులైనవారల పేర్లును ప్రత్యేక వ్యాసములో తెలియజేయబడును]

అంతట ౯-౯½ గంటలవేళ మహాసభ కార్యక్రమము ప్రారంభమయ్యెను మొదట జీవరత్నాకరప్రచారకమండలివారి భజనపార్టీ భజనజరిగినతర్వాత ఆంధ్రమహాసభా స్థాయిసంఘప్రచారకులగు శ్రీయుత మంత్రి నగమ వేంకటేశ్వరరావుగారు "ఆంధ్రమాత" గీతమును పాడిరి తర్వాత పుతుంబాక దుర్గాప్రసాదరావుగారు "అడుగనిదిఅమ్మయైనపెటదు శాశ్వతమవకషములను ప్రభుత్వమువారితో మొఱపెట్టుకొనవలెనను అర్థమునిచ్చునట్టి ప్రబోధపద్యములను పాడిరి తర్వాత సికింద్రాబాదు ఆర్యసమాజ గురుకులాశ్రమమునకుజెందిన ఒక బాలకుడు హిందీగీతము నొకదానిని పాడెను

తర్వాత శ్రీయుత మందుముల రామచంద్రరావుగారు మహబూబునగరమువకీలగు మౌల్వీ మునీరొద్దీన్ సాహెబుగారినుండి వచ్చిన సభకు మరాఠాలకందుకు విచారమును తెల్పుచు సభకు విజయముకోరునట్టి ఒక సందేశమును చదివి వినిపించిరి ఇట్లే మరియిరువురినుండివచ్చిన సందేశములును చదువబడెను

సంస్కృత విద్యాపోషణ

అంత శ్రీయుత చిదిరెమఠము వీరభద్రశర్మగారు ఈ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి

తీర్మానము

"మహావిద్యాపోషకులగు శ్రీమత్ ప్రభువ నిజాము ప్రభువుగారు యీ క్రింది ప్రార్థనలను సఫలపరచెదరని నాశతో ప్రభుత్వమువారి ద్వారా యీమహాసభవారు ప్రార్థించుచున్నారు

(అ) ఉస్మానియా విశ్వవిద్యాలయము [illegible] ఒక [illegible] సం[illegible] కొలేజి యేర్పరచి [illegible]

[illegible]

ఐదవ నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కార్యక్రమము

స్త్రీలకు దాయభాగముకోరు తీర్మానముపై తీవ్రచర్చ

సవరణ గెలుచుట — అసలు తీర్మానము ఓడుట

తీర్మానమునుగూర్చి ఉపన్యసించుచు శ్రీయుత వీరభద్రశర్మగారు మన దేశములోనుండు ౧౩-౧౪ విశ్వవిద్యాపీఠములలో ప్రాచ్యవిద్య తృరీక్షలు గరిపించుచున్నారనియు, ఒక్క మనఉస్మానియా విద్యాపీఠములో మాత్రమే ఆ యేర్పాటులేదనియు తుదకు విదేశమగు జర్మనీలోకూడ సంస్కృతవిద్య నేర్పు ఏర్పాట్లున్నవనియు సంస్కృతవిద్యావిషయములకు పరిశోధనలు చేయబడుచున్నవనియు, కాబట్టి మన ఉస్మానియావిద్యాపీఠముక్రిందగూడ అట్టిపరీక్షలనేర్పరచుట మంచిదనియుచెప్పి అసౌకర్యము కల్గనందుచే ఆ సంస్కృతవిద్య నేర్చుకొనదలచినవారు పరరాష్ట్రములకు పోవుచున్నారనిరి అత్యవసరములగు నిర్బంధప్రారంభవిద్య మున్నగువాటికే తగినంతద్రవ్యములేదనుచుండ, ఈ సంస్కృతవిద్యకెక్కడినుండి డబ్బుతేవలెనను ప్రశ్న నుశంకించి, ఇప్పుడే సర్వము ఏర్పడవలసిన అవసరములేదనియు మొదట ఒక సంస్కృత కళాశాల ఏర్పడిన చాలుననియు చెప్పిరి ఇక కళాశాలనిర్వహించుటకు చాలినంతమంది విద్యార్థులు లభింతురాయను సందేహముకూడ వలదనుచు రాయచూరు గుల్బర్గా నిజామాబాదు జిల్లాలలో తమ అనుభవమును బట్టి తగినంతమంది విద్యార్థులు తప్పక దొరకగలరని తిమనమ్మకమనిరి ఈసంస్కృతవిద్య హిందువులకవసరముకదా! మహమ్మదీయ ప్రభువెట్లు నిర్వహించు శంకకు సమాధానమిచ్చుచు నిజాంప్రభువుగారు ఎక్కువగ హిందువేననియు ఏలనన ఇంతవరకును వారేర్పాటుజేయించిన విద్యా సౌకర్యములన్నియు ఎక్కువగా హిందువులకే అనుభవములగుచున్నవనియు చెప్పిరి కనుక ప్రభువుగారు ఈకోరికను తప్పక మన్నింపగలరని అంటుచు, సభవారిని తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించగోరిరి

శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు తీర్మానమును బలపరచుచు సంస్కృతభాషా [illegible] భాషలకును తల్లియనియు సంస్కృత[illegible]ను తెలిసికొనక ఏభాషాపాండిత్యమును [illegible] యుగజాలదనియు మనపూర్వు[illegible] లు ఉద్గ్రంథములను ఆభాషలోనే [illegible] వ్రాయబడి అమూల్యనిధియై [illegible]

[illegible]

గుచున్నవనియు తుదకు పోలెండువంటి చిన్నదేశములోకూడ సంస్కృత విద్యాభ్యాసము చేయబడుచున్నదనియు మనదేశములోనే బ్రిటిషిండియాలో సంస్కృత విద్యాపోషణ కేర్పాటులున్నవనియు ఫార్సీ సంస్కృతములు రెండును చాలాప్రాచీనములగు సోదర భాషలనియు, అవి హిందూముసల్మానుల ఐక్యతకు ఉపకరించుననియు మాక్సుముల్లరువంటి ఆంగ్లేయులు, పండిత్ అతీము [illegible] ముసల్మానుల సంస్కృతపండితులు [illegible] మనలో [illegible] సంస్కృతపండితులు దినదినమునకు హ్రస్వమగుచున్నారనియు మన యీభాషను విదేశీయులాదరించుచుండ మనమే నిరాదరించితిమనియు చెప్పిరి మొగలాయి పాదుషాలకాలమునుండియు ముసల్మానుల సంస్థానములలో సంస్కృతాదరణము సుప్రసిద్ధము కావున తమ విశ్వవిద్యాలయమున సకల ప్రాచ్యభాషలకును అభిమానముతో తావొసగిన మన నిజాం ప్రభువుగారు ఈభాషకు ముఖ్యస్థానము నొసగవలెను ఆయుర్వేదము, జ్యోతిషము మొదలగు శాస్త్రముల పోషణకై ప్రతిజిల్లా ముఖ్యస్థానమందును మరియు నచ్చటచ్చటను తీరసితియందుండు సంస్కృతపాఠశాలలకు సాయమిచ్చి క్రొత్తపాఠశాలలను స్థాపించవలెను కనుక తీర్మానమును అందరును ఆమోదించవలెనని కోరిరి

తీర్మానము బహుజనాభిప్రాయముతో నామోదించబడెను

జాగీర్ల పోలీసు పర్వాట్లు

సిర్నాట భోజంపల్లి వెంకటనర్సుగారు ఈ క్రింది తీర్మానము నుపపాదించిరి

తీర్మానము

"పోలీసు అధికారములుగల కొన్ని చిన్నజాగీర్లలో నామమాత్రపు పోలీసులు మాత్రమే ఏర్పరుప[illegible] పోలీసు పాలనము జరుగుచుండుట [illegible] [illegible]

[illegible]

న్నవనియు అందుపెద్ద జాగీర్లనవలెనే చిన్నజాగీర్లకును పోలీసు అధికారములుగలవనియు, కాని చిన్నజాగీర్లు పెద్దజాగీర్లచేసినట్టి సంతృప్తిమునైన పోలీసుఏర్పాట్లను చేయుటలేదనియు ఏలనన చిన్నజాగీర్లఆదాయము అంత మంచిఏర్పాట్లను చేయుటకు చాలదనియు, తాడుపల్లి నవాబుజాగీరు మొక్రంబౌలాజాగీరు మున్నగునవి ఇట్టివాటికి ఉదాహరణమనియు ఈతీర్మానము అట్టి జాగీర్లకుమాత్రమే సంబంధించినదనియు చెప్పిరి చిన్నజాగీర్ల ఆదాయము తక్కువగుటచేత సాధారణముగా ఒక్కయుంతజమాత్రము ఏర్పరచబడును ఆజాగీర్లకు సంబంధించిన గ్రామములు ఒకదానికొకటి దూరముగనుండును అన్నిస్థలాలకును ఆ ఒక్కయుంతజం మాత్రమే పోలీసు అధికారియగుటవలన వ్యవహారములు త్వరగా జరుగకుండనవనియు అందుచే ప్రజాశాంతికి భంగము కలుగుచున్నదనియు చెప్పిరి ఈబోర్డుల ఆదాయము తక్కువగనుండుటచేత అక్కడి పోలీసులకు చాలినంత జీతములుకూడ లభించుటలేదనియు అందుచేవారలు ప్రజలను పీడించుకొని అనుచుండురనియు చెప్పిరి చిన్నచిన్న నేరములను గొప్పవిగా చెయుటకును, పెద్దనేరములను త్రోసివేయుటకునుగూడ ఈపోలీసులు, సమర్థులు ఎవని ఈప్రకారము చేయుచున్నారేమి యని అడుగుటకు పైఅధికారిలేడు ఎక్కడనో దూరమునందుండు మునతజందగ్గర మొఱపెట్టుకొనుటకు సౌకర్యములేదు ఆ ఫిర్యాదు న్యాయమువొరకట కష్టము అధాలతులున్న విగాని అవి సమయమునకు సహాయము చేయజాలవు. ఓ హాకిమే సర్కారులో ఫిర్యాదుచేసినచో వారు తమకు అధికారములేదందురు హోంసెక్రటరీకి పోయి కష్టాలు చెప్పుకొనుటయు కష్టమే ఎందుకనగా అక్కడపోయి చెప్పినకటి వారలు వ్రాసికొనని ఇంకొకటి—ఈ చిక్కులుండును ఇదేగాక రూ ౫౦ తీసికొని ౨౦ రూపాయలకు రసీదులిచ్చుట ఇటువంటిఅన్యాయములు జరుగుచుండును ఈకష్టములు తొలగవలెనన చిన్నచిన్నజాగీర్లలో పోలీసుఏర్పాట్లు ఖాల్సా పోలీసు క్రింద నుంచో వారలు జిల్లాలవారిగా నియమించియున్న మొహతెమీము లేజాగీరుపోలీసులపై అధికారము కల్గియుండురనియు, పోలీసుపై అధికారవర్ధ న్యాయము పొందదలచిన జాగీరు గ్రామప్రజలకును సౌకర్యమగుననియు శ్రీయుత రెడ్డిగారు చెప్పిరి

శ్రీయుత నారాయణరావ గారు తీర్మానమును [illegible] సర్కారు [illegible] ప్రజా [illegible] పో[illegible] ఏర్పా[illegible] చేయుచున్నారు[illegible] యు [illegible] చిన్నజాగీర్లలో పోలీసు [illegible] ఏర్పాట్లు చేయవలెనియు [illegible] చిన్న జాగీర్ల [illegible]

[illegible]

ముందువిధ్యాప్తుపు చేసికొనవచ్చుననియు, కాబట్టి సర్ఫ్-ఐ-ఖాలీవారి తహసీళ్ళలో ప్రజారక్షణకై ఎట్టిపోలీసు ఏర్పాట్లు చేయుచున్నారో, చిన్న జాగీర్దారులకూడ అట్టి పోలీసు ఏర్పాట్లు చేయుటకు బాధ్యత వహించవలసినదనియు, ఏజన్సీలోని జాగీరుగ్రామములు ఆజిల్లా పోలీసు మహకమా క్రింద నుండవలసినదనియు చెప్పిరి. ముగించుచు ఇప్పుడు జాగీర్దార్ పోలీసు అధికారములను జిల్లాపోలీసు శాఖక్రింద చేర్చువిషయమై విచారణ జరుగుచున్నదనియు కనుక ఈ తీర్మానము సరియైనసమయమున చేయబడుచున్నదనియు చెప్పిరి.

శ్రీయుత రామరెడ్డిగారుపన్యసించుచు ప్రజలకు పోలీసు అవసరమెంతేని కలదనిరి. పోలీసు వారలు ప్రజారక్షణ చేయాదురు. కాజీరాతులో స్పెషల్ క్రింద ఏపనేరమును పెట్టవలెనో మొదట నిర్ణయించునది వారు. ఇక జాగీర్లలో పోలీసువ్యవస్థను మార్పు చెప్పుచు, అంతేమాత్రమే ఈ పోలీసు సవివిషయములో సర్ఫ్-ఐ-ఖాలీలో పోలీసు కానిస్టేబులుగ నున్నవాడు జాగీర్లలో పెద్దపోలీసు అధికారి యగుటచే న్యాయము ఎట్లుండునో తెలిసికొనుడు. నేరములనుద ఫాం క్రింద నిర్ణయించుటకై పోలీసుకానిస్టేబులుకు ఉండవలెను. కదా! అదియుగాక జాగీర్లలో పోలీసులకై అధికారులు మాలుఅధికారులగుటచే మరి అన్యాయము జరుగుచున్నదనిరి. మాలు అధికారులకు పోలీసుపని ఏమాత్రము తెలిసియుండదు. పెద్ద జాగీర్లలో ఏలాటిదారపాట్లు లేవనియు, ఈ దోషములు చిన్న జాగీర్లలో మాత్రమేనవనియు చెప్పి ముగిస్తూ అట్టి జాగీరు పోలీసులపై అధికారమును ప్రభుత్వమువారు వహించవలెనని చెప్పిరి.

తీర్మానమునకు ప్రతికూలముగ ఎవ్వరు లేకపోవుట బహుళజనాభిప్రాయముచే సామోదింపబడెను.

ధర్మాదాయము

పిమ్మట శ్రీయుత మిరియాల నారాయణ గుప్తాగారు ధర్మాదాయములను గూర్చిన ఈ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి.

తీర్మానము

"ఆంధ్రవైశ్యులలో యిటీవల కలుగుచున్న ప్రబోధమునకు యీ మహాసభవారు సంతోషించుచు, ధర్మాదాయద్రవ్యమును దేశాభివృద్ధికరములగు కార్యములకు, ముఖ్యముగా విద్యాభివృద్ధికై, వినియోగపరచుట ఆవశ్యకమని యీ మహాసభవారు సూచించుచున్నారు."

నారాయణగుప్తగారు మరల ఈతీర్మానమును తామే ప్రతిపాదింపవలసి వచ్చినందుకు విచారపడిరి. ఈధర్మాదాయము సక్రమముగా వినియోగించుటలేదను అపవాద తెలంగాణా వైశ్యులపై కలదు. కొన్నిచోట్ల సక్రమముగనే వినియోగించబడుచున్నది దానికి తమకు సంతోషమే. సంతర్పణలు, బ్రాహ్మణభోజనములు మొదలైన వానిని వినియోగించకూడదని కాదు. కాని అధర్మాదాయమునంతటిని ఒకపనికే పరమ చేసి ఈ నింత, దీనికింతయని విభజించి-అనిర్ణయము ప్రకారము దానిని వినియోగించవలెను. వైశ్య సంఘములకు దీనినిఒసగినమనకే ఈసందర్భమున ఉపన్యాసకుడు ఖమ్మముమహాసభలో ఇట్టితీర్మానము పై చర్చసమయమున జరిగినగలభాను జప్తికి తెచ్చిరి. ఇప్పుడు హైదరాబాదులో నొక వైశ్యసంఘము ఏర్పడి వైశ్యుల విద్యాభివృద్ధికై కృషి చేయుచున్నది. వారలు ఒక గ్రంథాలయము విద్యార్థివసతిగృహము పెట్టించవలెనని తలచుచున్నారు. వానికి ద్రవ్యము అవసరమైయున్నది. అట్టివానికి ధర్మాదాయమును వినియోగించవచ్చునని.

బచ్చు వెంకటేశం గుప్తగారు తీర్మానమును బలపరచుచు, ఈతీర్మానము కేవలము వైశ్యులకు సంబంధించినదేననియు [illegible] ధర్మాదాయము [illegible] చుండుట ఆచారమనియు [illegible] సక్రమముగా వినియోగించ [illegible] ప్రజలయందు [illegible] విద్యార్థి [illegible] సంఘమునకు ఏలాటో [illegible] కారము [illegible] ధర్మాదాయ [illegible] వినియోగించుటకు [illegible] చెప్పిరి [illegible] సహాయము [illegible] చేయుటకు

బ్రాహ్మణులకే భూరిదానములు మొదలగునవి ఇచ్చుటకు హైదరాబాదు లోని [illegible] చేయుచున్న సమావేశములకు [illegible] వచ్చు వారు [illegible] కొరకు ఉపయోగించవలెనని సూచించిరి.

అధ్యక్షులవారు తీర్మానమును బలపరచుటకై అందరిగారావుగారిని పిలిచిరి, కాని వారచ్చట లేకుండిరి. తీర్మానము ప్రతిపాదించబడెను. అది బహుజనాభిప్రాయముతో సామోదించబడెను.

స్త్రీల హక్కులు

ఈతీర్మానముపై వాదోపవాదములు జరిగినవి. కుదకు స్త్రీలకు [illegible] కూడ ఆస్తిహక్కు ముఖ్యముగ నిచ్చినది. అట్టితీర్మానముయొక్క స్వరూపము యీ క్రింద విధముగ నున్నది.

"స్త్రీలకు దాయమునందు అంశమునిచ్చు గ్రంథము అత్యుత్తమమైన పురుషులకువలెనే సమానముగ హక్కులను అభించునట్లు శాసనము సాధించవలయునని యీమహాసభవారు ప్రభుత్వము వారిని కోరుచున్నారు."

ఈతీర్మానమును ప్రతిపాదించుచు, శ్రీమతి సీతామహాలక్ష్మిగారు హిందూస్త్రీకి సంఘములో నేడు కుటుంబములోనున్న పరాధీనతను వివరించిరి. హిందూస్త్రీకి ధనమిచ్చి చెప్పుకొనుటకు తగినఆస్తిలేదు. దీనివలన వరకట్నములను వని స్త్రీకి ధనము సమకూర్చుటకై ఏర్పడినవి. వరకట్నముల ఆచారములోని దోషములు అందరికిని తెలిసినవే. ఇంకేగాదు స్త్రీకి తన సొంతఆస్తి అనునది లేకపోవుటచే ఇంటిలో పురుషులకు ఆడపిల్లలకు విద్య నేర్పించవలెనను కోరికలేనప్పుడు యింకాలేదని చదువు చెప్పించుటకు సాధ్యము కాకపోవుచున్నది. ఆడపిల్లలకు విద్యలేనందువలన సంభవించుచున్న కష్టములనుగురించి సీతామహాలక్ష్మిగారు ఈ సందర్భమున విశదపరచిరి. స్త్రీ ఆస్తికి యజమానురాలు కాజాలనందున ఆమెకు సంఘములోగాని, ఇంటిలోగాని హోదాయనునదే లేకుండపోవుచున్నది. పురుషునితో సమానమైన హోదాలేక సేవకురాలుగా [illegible] స్త్రీలకు గొప్పసంతతి కలుగజాలదు. ఈ కారణములన్నిటిచే స్త్రీలు ఇటువంటి తీర్మానముకొరకు ౧౫—౨౦ ఏండ్లనుండి ఆందోళన చేయుచున్నారు. బ్రిటిషిండియాలోకూడ ఈఆందోళన జరుగుచున్నది. ఇప్పుడు డాక్టరు దేశ్ముఖ్ గారు భారతశాసనసభలో ప్రవేశపెట్టుటకై నోటీసిచ్చియున్నారు" అనుచు సీతామహాలక్ష్మిగారు "ఇప్పటి మన అధ్యక్షులవారుగూడ మన అద్యప్రకాశమున శాసనసభలో సభ్యులుగానున్నారు కనుక, వారును స్త్రీలకు వారసత్వపు హక్కు-లనిచ్చు శాసనము నొకదానిని వారికొలువుమందే శాసనసభలో ప్రవేశపెట్టవలెనా"వని ప్రార్థించిరి.

శ్రీయుతచ్చలిజాల వెంకటరంగారావుగారు తీర్మానమును బలపరచుచు ఈతీర్మానము మనఆశక్తులు, బిడ్డలున్నసవారలకే సంబంధించినదని విపాచ్ఛరించిరి. మనము స్త్రీలకు దాయభాగము నకు అర్హతను ఇవ్వకపోయినచో, లేపువారలు లాతాక్కారముగా ఊడకుండుకొందురనిరి. న్యాయశాస్త్రములలో స్త్రీలవిషయమైయున్న చట్టములు పురుషులకనుకూలముగా నుండుటచే స్త్రీలకు దాయభాగము తప్పక యీయవలయునని తర్వాత స్త్రీలకు దాయభాగములభించుటవల్ల వరకట్నముల దురాచారముపోవుట స్త్రీలకు విద్యాసౌకర్యము లేర్పడుటయున్ను గుణము మంచిఫలితములను వివరించిరి.

శ్రీయుత వెంకటరాజన్న అవధానిగారు తీర్మానమును బలపరచుచు తమకు స్త్రీవిధవ [illegible] కల్పించవలెనని వారు చానిపలని యు, మన స్త్రీలకు [illegible] హక్కు-లేదు [illegible] మన [illegible] భాగం [illegible] దానిపలని [illegible] యోగముననియు, మహాభారతములో [illegible] స్త్రీలకు ఆస్తిహక్కులుండెననియు, స్త్రీలకు అట్టిహక్కు-లేదని [illegible] సంఘము [illegible] హిందూసంఘము [illegible] స్త్రీలకు దాయాహక్కు లేదనుటచే, [illegible] పెరుగుట [illegible] అనియు, [illegible]

ము [illegible] చెప్పిరి.

సవరణ

పిమ్మట [illegible] శ్రీయుత్ మాధవరావుగారు [illegible] కొండ్యాల రామారావుగారితోను, [illegible] మాట్లాడుకొనియున్న [illegible] తీర్మానమునకు [illegible] ప్రతిపాదించిరి. [illegible] "దాయములందు అంశమును" అను పదము లను తీసివేయుటకు కోరుచున్నది. సవరణను గూర్చి ఉపన్యసించుచువారు, స్త్రీలకుదాయములో అంశమును ఇచ్చునటువలెనేయనునట్టిదియు మనుగురించి ఆలోచించవలసినదిగా ప్రోత్సాహించిరి. అందుచే ఇప్పటికే హిందూకుటుంబమునందు వాలుగుభాగములైనఆస్తి-తల్లి, భార్య [illegible] [illegible] వంత చిన్నదగునవనిరి. ఇంకొకచిక్కు-మన, స్త్రీకి దాయాంశముగా తల్లి స్త్రీలో నాలుగ ఇంకొకదానిలో నాలుగు ప్రశ్న ఉదయించునని. స్త్రీలకు ఇప్పుడు తీరునని చెప్పకొనదాగినదేదియు లేదను మాటకు సమాధానమిచ్చుచు, వారు స్త్రీధనము సొమ్ములు స్త్రీలకేననిరి. స్త్రీలకుదాయములో అంశమునిచ్చు, ఖాయాను బ్రిటిషిండియాలో ఇంతవరకును ఉన్నట్లు తమకు తెలియదనియు, ఇకముందు ప్రవేశపెట్టినచో దానిఫలితములు ఎట్లుండునో తెలియగలవనియు ఎవరైనను అస్తిలోని స్వాలగుటవల్ల కలుగునష్టము - దానికొవ్వుదని యని చెప్పిరి. ఇంకొక ఆక్షేపణను సూచించుచు, స్త్రీలకు దాయములో అంశమునిచ్చుశాసనము ఆంధ్రుల ఒత్తిడిచేజరిగినను అదిహిందువులందరిని బాధించుననియు, అసలు హిందూస్త్రీలకు కలుగునష్టమునుగురించి హిందూసంఘమంతయు ఆలోచించుట కవసరము. అందువలెననియు కావున ఈతీర్మానము ఆంధ్రమహాసభవారు చేయజాలరనియు చెప్పిరి.

రాంరెడ్డిగారు సవరణను బలపరచుచు, అసలుతీర్మానములో సూచించబడిన సవరణలు సరమాలేదాఅని చెప్పుటకుముందు, స్త్రీలఆస్తిపాయము ఈసవరణచే సెలవేయుచున్నదానిదానిని తెల్పవలెననిరి. బిడ్డలకుగాని కోడండ్రకుగాని దాయభాగములేమి కొత్తవనానికి తల్లితండ్రులకులు తనకి యజమానురాలైన గుదురు కావున ప్రత్యేకతీర్మాన మనపరములేదనిరి. [మధ్యలో సభ్యులుకొందరు సవరణమీద చదువుడని కోరగా రెడ్డిగారు నిరాకరించి వాదించుయుండిరి. చదువుడనని వినుగుతోననిరి. ఈవిషయముకారణము సవరణవిషయమై కొందరుసభ్యులు ప్రతికూలభావము చూపుచు సవరణపై ఉపన్యాసమును కొంతవిరసముతో చూచుటయే అయియుండును. రెడ్డిగారి ఉపన్యాసము సమాధానము సభాసుధ్యాదోచితము కాదనిసభ్యులు కొందరుఆక్షేపించగా, అధ్యక్షులవారు లేచిఅమాటలను వాపసుతీసికొనునట్లు ఉపన్యాసకునికో

రెనని అందువలన ఉపన్యాసకుడు [illegible] కోరెను. [illegible] మరల [illegible] కొనసాగించిన [illegible] చింతిల్లుచు, సవరణను అంగీకరించుటకై కోరిరి.

మద్దిరాజు రామకోటేశ్వరరావుగారు తీర్మానమును బలపరచుచు, "ఇదిఒక గొప్పసమస్య. దీనిలము సంఘసంస్కారవిషయములలో [illegible] ఆయుత్తున్నది. అవిషయము [illegible] పైనాదులలోకూడ తెల్పియున్నారు కాని హిందూధర్మశాస్త్రమును [illegible] సవరణచేసినదేగాని, ఈతీర్మానము [illegible] "[illegible] పెండ్లిచేసా"రంటారు. అపెట్టెందుకు [illegible] "ఎవరికిచ్చారో"అంటారు. ఇంకతేదేమి హిందూసంఘ వ్యవస్థను [illegible] వ్యవస్థను కావున హిందూధర్మశాస్త్రమునకు [illegible] శాసనమేర్పడవలెనే గాని ఈతీర్మానమును చేయుటమే హిందూధర్మశాస్త్రమంతా అవిధమును మారుమారుచేయుట కోరదగినదికాదు. అందువల్ల స్త్రీలకుదాయాంశము నిచ్చుటకు కోరదగినదికాదనిరి.

ఇంకను ఉపన్యసించుచు స్త్రీలకు దాయాంశము నిచ్చుటవలన వారలకు పురుషులతో సమానము రైన హక్కులభించునని సంతోషించుచున్నను దానితోగూడ పురుషులకుండు కష్టములు బాధ్యతలుగూడ స్త్రీలపైపడు నేమోయని తమకుభయము కలుగుచున్నదనిరి. అసలే తోపాటుమూగనులు పడుచుయున్నగుణమేమో ఈ అంటుకొనునుగదా! కనుక దాయాంశమును స్త్రీలకిప్పించుట స్త్రీలకు కోరదగినదికాదు. ఇప్పుడు పురుషుడు సకలభారమును నెత్తిమీద వేసికొని స్త్రీలకై ఎన్నియోకష్టములను పడుచున్నాడు.

స్త్రీలకు సంక్రమించుచున్న ఆస్తులపైపురుషులకున్నట్టి హక్కు-లనిచ్చు విషయమై తమకు ప్రతిక్షేపణగాని లేదనిరి. ఇదిఅన్ని సంఘములలోను కలదనిరి.

స్త్రీలహక్కు-లు ఆయాదేశములలో ఆయావిధములుగానున్నవి. మనదేశములో నున్నరీతిని తారుమారు చేయక ఇప్పుడున్నస్థితినే ఉంచవలెననిరి.

స్త్రీలకుదాయాంశము నిచ్చుటవలన కలుగు కష్టములనుగూర్చి తామొకవ్యాసమును వ్రాసియున్నామనియు, దానిని పత్రికలలో ప్రకటించవలెననియున్నామనియు, అదిప్రకటించబడినపుడు అక్షరములు సంపూర్ణముగ బోధపడగలవనియు చెప్పిరి.

[౧౦ వ పేజీ చూడుడు]

ఆరోగ్యము వైద్యము

వానకాలపు మాగాణి సేద్యము ఆశ్లేషవరకు అంతము కావలయును

మఘూశాంతము "సేద్యశాంతము"న నిబంధన రద్దుకావలయును

శ్రీయుత కొలవర్తి కొండలరావుగారు

గష్తినిషాన్ (3) [illegible]

[illegible]

మహిళ

స్త్రీలువిన్నారా?

కొన్నిరెన్ను అనగానేమి, నాటకమా లేక వన భోజనమా లేకతమాషాశా, మానవిహారసభ లవిషయములో కొంత చెప్పగలసియున్నది స్త్రీలసభ జరిగేసలమునందు చాల అశ్రద్ధగా నుండిరి అసలములో యెంతోగడబిడ నవ్వు లు, గుసగుసలు, టేబిల్ పైన ఒరగడము ఒకరి తోనొకరు ముచ్చటలు పెట్టడము విచిత్రమైన మాటలు—ఇటువంటివి యెన్నియోజరిగినవి. ఈ విషయము సభకువచ్చిన స్త్రీ, పేక్షకులలోకాదు వేదికసభ్యులనిదు జరిగినముచ్చటలు వింతలు చూచినేను ఇదిసభజరిగే స్థలముకాదు, బడిపిల్ల లు ఆడుకునేస్థలమనుకొంటిని స్త్రీల ఉపన్యా సములు ఇచ్చేసమయములలో వేదికపైనకూర్చు న్నవారుకొందరు "అక్కడ అల్లరిచాలయు న్నది ఉపన్యాసము ఇచ్చినయేమిలాభము లేదు చదివినవాండ్లందరు యిక్కడనేకూర్చున్నారు ఇక్కడనేకుర్చీలలోకూర్చుండి మాట్లాడితే చాలు, వనిని ఆలాగుననే కొందరు కూర్చుండి తమఉప న్యాసములుఇచ్చిరి అవునవును కొందరని రి ఇటుచేయుట చదువునేర్చిన స్త్రీలలక్షణముకా దు విద్య తెలివితేటలులేని స్త్రీలయందు ప్ర బోధముకలిగించుటకే ఈకాన్ఫరెన్సు జరుపు ట విద్యావతులు తమకర్తవ్యమును విస్మరించ గూడదు చూడుడు పురుషులలో ఈరీతిగానే జరిగినదా? మనమందరముకూడ చూచియేవుం టిమి వాండ్లలో, యెంతశాంతము, గాంభీర్య ముఉండెను, విద్యవచ్చిన స్త్రీలు విధ్యుక్తముగా సభలఉద్దేశ్యమును మరవగూడదు విద్యరాని వాండ్లకు ఆదర్శముగా తిరుగువారలము పైకితె చ్చుట విద్యవచ్చిన స్త్రీలయొక్క ముఖ్యకర్త

మాఫీగాని, తలపుమాల్ గైరుముగ్రాలుగాని వుండనేరవు

ఏచెరువులోనైన తాటిపైకులకుపోగా పున హోతిలికి, మృగశిర ఆర్ద్ర కార్తులలో నీరుయి చ్చుటలేదు ముందుకార్తెలవర్షములను వీక్షించి మళ్లీ నీరువచ్చినగాని గ్రామయజమానులు నీరు విడువరు ఈకార్తెలోనీరుయిచ్చినయెట్లునిష్పార మైనభూమిపైతము ఫలమునివ్వగలవు? ఈ స్థా పనే పుష్యమిరమామత్ చారాణ స్థాపించు చున్నది

స్త ౧౩౪౫ ఫాలుకుగూడ కొంతభాగము విగ్రయిక్సులో మాఫీఅయినదని తెలియుచున్న ది. యిట్టిమాఫీ రైతులకు కొంతతోడ్పకును ఈసంవత్సరం కార్తెలవివరము ననుసరించి క్రిం దిపట్టిక మాచిన గోచరము కాగలదు

ఒకయకరమునకు సహజపంట పుట్టి, మంచి బలముకలిగి మంచిభూమియందు యాకరమునకు పుట్టిన్నర యింకా సుక్షేత్రమై బలముగలిగి మంచికార్తెలో విత్తనంపెట్టిని రెండుపుట్లు

పుష్యమి

పాటు యకరం ౧ కి	అలుగడు
౦౹౹౦ లేక ౧	౧ లేక ౦౹౹౦

ఆశ్లేష

పాటు	అలుగడు
౦౹౹౦ తూములు	అరుమణుగులు

మఘ

పాటు	అలుగడు
నాలుగుమణుగులు	తలపులేకఒకమణుగు

పుబ్బ

పాటు	అలుగడు
రెండు మణుగులు	

కొట్టి కాలముమారినందున అదియొక్క వైశ్యతత్వము ఆశ్లేషయు పెద్దచెర్లకింద అ యాకట్టువిశేషతకు ఒట్టుసందర్భములను ఒట్టిభూ మ్యాదాయశాఖ యుక్తయుక్తములు విచక్షణ చేయగలరు

నీరు చెరువులలోవున్నను,లేవచ్చినను మృ గశిర ఆర్ద్రకార్తులలోనే పొలములకువిడిచి ఇట్టికార్తెలలోనే వెన్నపరచుట సౌకర్యములు కలిగించవలయును.

శ్రీరామచంద్ర పండ్య్రతశాస్త్రి గ్రంథాలయ స్థితి

క్రొత్త ఏర్పాటు

నేనీమధ్యకొంత దివసములలో ముఖ్యులైనమిత్రు లగు దైవజ్ఞ వి.వి. రామేశ్వరశర్మగారు [గ్రంథా లయకార్యదర్శి]చే నాహ్వానితుడనై యుంటి తెంచియుంటిని ఆట్టితరి గ్రంథాలయ విషయ మునుగూర్చి యుచితి సమయానుకూలముతో ముచ్చ టించితిని కార్యదర్శిగారిచట్టి సమయోచితముల్లేవ రును గ్రంథాలయవిషయములో శ్రద్ధలేక యు న్నారనియు మరియువారికి తీరికకలిగినపుడేని గ్రంథాలయభవనమునకే తెంచి వారుపత్రికల జ దువుటకుగూడ వచ్చుటలేదనియు నుడువుటవల న నేనును, కార్యదర్శిగారును స్వయముగకొం దరు నవయువకులకడకేగి గ్రంథాలయ విషయ ములో సంప్రతించితిమి అద్దానిఫలితముగా శ్రీ యుత మ రా॥శ్రీ పొర్లాటివామనయ్యసేఠుగా రును,మరియు శ్రీయుతమోర్లాటి నారాయణసే టుగారును నేటినుండియేమును శక్తివంచనలే కుండ గ్రంథాలయసర్వతోభివృద్ధులవిషయమై ప్రయత్నింతుమనియు నుడివిరి అటుపై కార్య దర్శిగారు ఏదేనికార్యము తలపై నుండినగాని ధయముతోనే దేనిపనిజేయుటకు నుత్సాహ ముండదు గాన నేను నాకార్యదర్శిత్వము నతను యువ్విధయుల కొప్పగించెదనని నుడువుచు,తమ పోత్సాహమంతులిట్టి కార్యభారమును వహించిన నెట్టిలోపములులేకుండ నుందునవనియు నాబో టిబీదవానివలన నీకార్యము నెరవేరుట కష్టమని యును, వ్యాసములను,వార్తలను ఏదేనిపత్రికల కువ్రాయుట, మరియు గ్రంథాలయములోని వ్రాతపనులను నేను నెరవేర్తుననియు చెప్పిరి. అటుపై శ్రీయుం వామనయ్యగారును యుం నా రాయణగారును నేకగ్రీవముగ నద్దాని నంగీకరిం చుచు, ప్రతిమాసచందాలను వసూలు మున్నగు సర్వభారమునువహింతుమని నుడివిరి మరియు గ్రంథాలయాధ్యక్షులగు శ్రీపండిత ఆనంతరా మశాస్త్రి, విఠలశాస్త్రిగార్లును గత సంవత్సర మున పురాణకాలక్షేపములవలన లభించిన రూ ప్యములవలన గ్రంథాలయమునకు గొన్ని పొత్త ములనొసంగెదమని వాగ్దానమొనర్చియుండిరి ఉదారహృదయులగు నీ పండితోత్తములను గంథాలయవిషయములో శ్రద్ధబూని యుప యుక్తములగుపొత్తముల తెప్పించియిచ్చి తమ వాగ్దానములను బూర్తిచేసికొనెదరుగాక.యని విశ్వసించుచున్నాను మరియు పూర్వ కార్య దర్శిగారగు వి.వి.ఆర్ శర్మగారును శాశ్వత స్వతము కార్యదర్శిగానున్నట్లు తలంచుచుగ్రం థాలయసర్వతోభివృద్ధులయెడ వెనుదీయని ప్ర యత్నము నందరిని ప్రోత్సహించుచు గ్రంథా లయకీర్తిప్రకీర్తులు తమవేయునితలంప ప్రార్థిం పబడుచున్నారు

ఇట్లు
పి లింగయ్యశాస్త్రి
బి ఏ,
ఉభయభాషా ప్రవీణ విద్వాన్

ష్యము పూనా బొంబయి ప్రాంతములలో స్త్రీలసభలుజరుగును వాండ్లసభ్యత గంభీరము, ధైర్యము అన్యస్త్రీలలో వుండులక్షణములు స భలలో గోచరించును విద్యలేనివాండ్లనిపైకి తెచ్చేప్రయత్నములు చేస్తారు విద్యలేనివాం డ్లను తమ అక్కచెల్లెండ్లమాదిరిగా భావించు దురు ఏమి? మనముయెందుకు అట్లుచేయరా దు ఆలోచనచేయవలెను నేనుఇట్లు వ్రాసినాన నివేరేకల్పక నన్నుగూర్చ మీసోదరినిగాభావిం చగలరు

ఇట్లు
ఆంధ్రస్త్రీ

అనంతవిద్యాలయము

ఈవిద్యాలయము సంజీవురావుపేటకు ఒక మైలుదూరమున నరణ్యమునయున్నది ఈపాఠ శాల ప్రప్రథమున శ్రీయుత కుల్కచర్ల దేశ ముఖు అనంతరావుగారి కృషిఫలముకుమారుడు పది హేను సంవత్సరములనాడు స్థాపితమై కుల్కచ ర్లయనుమారనే పదికత్సరములవరకు పనిజరుగు చుండెను శ్రీయనంతరావు దేశముఖుగారి మిత్రు లగు సంజీవురావు దేశముఖు నారాయణఖేడ దేశముఖు చొప్పెట రామకిషన్‌రావు దేశముఖు నాగధరదొరవారు మున్నగు ఈప్రాంతపు వి ద్యాభిమానుల యాదరణచే గొప్పసహాయముల బొంది పైవారలకృషిచే నైదువత్సరముల నాడు యరణ్యమునకు "శాంతిసదన్"యని నామకర ణంబొనర్చి అనంతవిద్యాలయము నిటనుంచిరి ఇటునూడు పెంకుటెండ్లుగలవు అందొకగృహ మును శ్రీసంజీవురావు దేశముఖుగారి స్వంతధన వ్యయముచేకట్టించిరి మరిరెంటికినిగూడ వంద రిలోబాటు ధనసహాయమొసగిరి ఈపాఠశాల యందు సెకండ్ ఫారమువరకు మరాఠి, ఉర్దూ ఇం గ్లీషుభాషలలో విద్యనేర్పుదురు. ఈసంస్థ పై

భారతీయ ప్రాచీనత్వముయొక్క సంస్కారములు [illegible] ప్రకృతి మహాభాగ్యవంతుల [illegible] శాంతినికేతన్ [illegible] విద్యార్థులు [illegible] బెంగాలు [illegible] యొక్క తరువాతి [illegible] ప్రత్యేకమైన ముష్టియందు విద్యార్థులకు [illegible] వనున్నారు. మఱియును పాఠశాలలో [illegible] విధములవ్యాయామము (దేశాభ్యుదయము) [illegible] ద్యమున్నట్టువి నేర్పుదురు. ఇదియునుగాక పాఠశాలపక్షమున నొక గ్రంథాలయముగలదు నాలుగువారపత్రికలు వివిధభాషలలో వచ్చుచు న్నవి కుమారు పదిహేనువందలపొత్తములున్న వి. విద్యార్థులు సదాశుద్ధమ వస్త్రధారణ [illegible] లవారు శ్రీయనంతరావు దేశముఖుగారు తమ గృహకృత్య సర్వభారమును తనసహోదరుని కప్పగించి తమజీవితమునకొంత పాఠశాలకున ర్పించుచున్నారు. వీరికృషిమిగుల ప్రశంస నీయము

ఇట్లు
వి వెంకటరామేశ్వరశాస్త్రి
శంకరంపేట

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను

ఆలంపూరు తాలూకాలో క్షామము

ప్రభుత్వము వారికి ప్రార్థన

ఈ తాలూకాలోని క్షామమును గురించి నుమారు నెలరోజుల క్రితం కొన్ని పత్రికలలో వ్రాసియుంటిని ప్రభుత్వము వారు క్షామనివారణార్థమై యెట్టి చర్యను గైకొనకుండుటయేగాక పన్నులు పూర్తిగా సక్రమముగా వసూలు గావించుచున్నారు ప్రారంభదశలో పుణాస పైర్లు వర్షములు లేక వశించిపోయి రైతులు భీతి కంపితులైయుండగా కొన్ని గ్రామముల బీదలకు పనులు కల్పించు నిమిత్తమై ఆయుమవంచ లయోహా యం. మా. తనహశీల్దారుగారు మంజూరు చేసిరి కాని తదనంతరము యింతవరకును ఎట్టి చర్యను గైకొనలేదు

ఈ తాలూకాలో మొత్తము నలుబదిమూడు గ్రామములు గలవు అందు మూడు గ్రామములు నిర్జనమైపోదుపడి నామమాత్రావశేషముగానున్నవి పుల్లూరు భైరాపురము, బస్వాపురము, వుండవెల్లి, మానవపాడు, మొదలైన గ్రామాలలో సంపూర్తిగా క్షామముగలదు రూపాయికి పావులావంతు పంటలుగూడ ఫలించలేదు తాలూకా మొత్తముమైన తక్కశిల, బెల్లాపురము శేరిపల్లె అను మూడు గ్రామములలో మాత్రము పునాస పైర్లు పంటలు పండినవి రబ్బీ పైర్లు యీమూడు గ్రామములలోగూడ పావుఅహిస్సా కంటే ఎక్కువ ఫలించలేదు క్షామపరిస్థితులు యీప్రకారముగా నున్నను, పన్నులు యీప్రకారము వసూలు గావించుచున్నారు. పశువులకు మేతలును ఋణగ్రస్తులగు రైతులకును కూలినాలిచే జీవించు బీదలకును కూడులేక దుర్భరముగా నున్నది రానురాను యీ క్షామము యింకను నెట్టి హీనస్థితికి దెచ్చునో తలంచుటచే మనస్సుకు కష్టముగానున్నది అటిపన్నులు యథావిధిగా వసూలుకాబడుచున్నవి. తపాలములకు మాత్రము రెండణాలు (రూపాయికి) మాఫీ దయచేయబడినది కాని తాలూకాలో తరిపొలము రూపాయికి అణావంతుగూడలేదు కావున యిది రైతులకింతమాత్రము సహాయకారి కాజాలదు

ఇట్టిపరిస్థితులలో మహోన్నత వైభవహించిన ప్రభుత్వము వారు వసూలు కాబడిన పన్ను లయినను యీ తాలూకా క్షామనివారణార్థము వయోగించి తమ బీదకుబిడ్డల నుద్ధరించగలరని ప్రార్థన

ఇట్లు
ఒక విలేఖరి.

ఆంధ్ర మహాసభ స్థాయీ సంఘమువారికి సూచన

ఈ తాలూకా మొత్తము అచ్చ తెలుగుదేశము కన్నడరాజ్యమగు రాయచూరుజిల్లాలో చేరినది. యీ తాలూకాకు మహబూబ్ నగరు దేశమగు గుల్బర్గా జిల్లాకుగాని మహబూబ్ నగరు గాని రాకపోకలకు తగువసతులు యీ తాలూకావారికి లేవు యీ కారణముల వల్ల యీ తెలంగాణా రైతులు అనేక యిబ్బందుల పాలగుచున్నారు యీ తాలూకాకు తెలంగాణా జిల్లాయగు మహబూబునగరము సరిహద్దునను మిక్కిలి సమీపమునను గలదు నూటికి నూరుపాళ్లు తెలంగాణాయగు జిల్లాలో నేగలవు యీ కారణముల వల్ల యీ తాలూకాను మహబూబునగరమునకు చేర్చుట రైతులకు మిక్కిలియనుకూలముకావున ఆంధ్రమహాసభవారు యీవిషయమై కృషిచేసి కౌన్సిల్లో ప్రవేశపెట్టి అమలుకు తేగలరని ప్రార్థన

ఇట్లు
నంబిరామయ్య రెడ్డియు గ్రాండి

గోలకొండ కవుల సంచిక

చందాదారులకు	వెల రు	౧–౦–౦
ఇతరులకు	,, ,,	౨–౦–౦

నిజామాబాదు జిల్లా పద్మశాలీల భరింపరాని కష్టములు

ప్రభుత్వోన్నతోద్యోగులకు విన్నపము

[నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరుతాలూకాలో చేరిన పోచంపాడు, పోసానిపేట, కోమన్‌పల్లి, ఉపి రాబాదు, తాళ్లరాంపూరం, దోనకల్లు, పీరగట్లు, మరియు పాటుపల్లి గ్రామములపద్మశాలీలు తమకుకష్టపెట్టుచున్న భూమ్యాదాయ (మాలు) శాఖోద్యోగులనుగూర్చియు, పోలీసు ఉద్యోగులనుగూర్చియు, అటవీశాఖోద్యోగులనుగూర్చియు మొరపెట్టునొకపత్రము తమసంతకములతో నిజామాబాదు మండలాధికారిగారిపేర పంపుచు, దానిప్రతిని హైదరాబాదుస్థానికపత్రికలకును, మాకును మరియు భూమ్యాదాయ,పోలీసుశాఖ సదరుల్మహాంగారికిని మెదకు నూబేదారు జంగ్లాతు నాజంగార్లకును పంపించియున్నారు దానిని ప్రచురించుచున్నాము]

గో ప సం

౧. హిందూజాతికిజెందిన, ప్రాచీనమునుండి గౌరవకులముగా ఎంచబడుచు, మరియు పవిత్రగ్రంధములవలన తెలియు మార్కండేయఋషి మతమునకుజెందిన పద్మశాలీయులమగు మేము పైన చెప్పినగ్రామనివాసులము చిరకాలము జరుగుచుండినవిధమునకే ప్రస్తుతముకూడాను ఘ. వ. మాప్రభుత్వముక్రిందనుండు అభివృద్ధి కలిగియున్నాము

౨. బట్టలునేయు మావృత్తి అయియున్నది. ఈవృత్తి బట్టనేయు మాప్రాముఖ్యము తేటపడగలదు. ఆధునికకాలమున వచ్చుచున్నవిదేశకర్మాగారపుబట్టలచే మావృత్తి క్షీణించినది, క్షీణించుచున్నది.

౩. ఇట్టి హీనస్థితియందున్న మేము అందులో పైనవహరించిన గ్రామవాసులము ఇట్లుండగా, పటేల్ పట్వారీలు మరియు అధికార్లు తమస్వంతమునకును, ప్రభుత్వోద్యోగులు పోరాగా వేంచేయునప్పుడును కోళ్లు, గ్రుడ్లు మొదలగునవి తెమ్మనుటయు హాజరులేకున్న తెప్పించుకొనుటయు మొదలగుహామాతులు చాలాకలవు. గా చలాయించుచున్నారు. మేము మాంసభక్షణము, మద్యపానము మొదలగువాటివిసర్జన చాలాకాలముక్రిందటనే చేసియుండుటచే, పైవిధముగకోరబడువస్తువులు మేము సర్బరాహి చేయుట మాధర్మమునకు విరుద్ధము.

౪ మాలు జంగ్లాతు మరియు పోలీసుఅధికారులువచ్చునప్పుడు పైవిధమున వస్తువులు తెప్పించుకొనుటయేగాక పటేలుపట్వారీలద్వార మంచములు, చాపలు బలవంతముగా తెప్పించుకొనుచుందురు, ఈ పైవస్తువులు బలవంతముగ తెప్పించుకొనినను దీనికిప్రతిఫలముకూడా ఇవ్వరు. మేము వారి ఆజ్ఞోల్లంఘనము చేసిన కఠినమైన మాటలతో పనిచేయించుదురు. ఇదికేవలము చట్టవిరుద్ధముకదా!

౫ మేము దయామయులగు మ. ఘ. వ. ప్రభుసర్కారుకు మావృత్తిసంబంధములగు పనులు సాధ్యమగువంతవరకు చేయుటకు సంసిద్ధులము ఆదిమావిధియనికూడా తలంతుము కాని పటేలుపట్వారీలు, మరియు ఇతరోద్యోగులు చేయు నిర్దాక్షిణ్యకృత్యములు ప్రభుత్వశాసనోల్లంఘనమేగాక మేముసహింపలేనంతటివిగా ఉండును

౬ మీచే అనుమతింపబడినసన్నదు ౧౩౨౪ ఫ ఇస్ఫందారు ౫ వతేదినాటి మాల్గుజారిమొతెమదు ౭ వ నిహాజ్ గస్తీప్రకారము ప్రభుత్వోద్యోగులకు సాధ్యమైనంతవరకు నెరవేర్చుటలో సంశయములేదు, ఉండదు మేము ఎల్లప్పుడు మీపాలనక్రింద రైతువలె జీవించుచుందుము

౭ ప్రభుత్వ పరిపాలనావిధానము మిక్కిలి న్యాయముగను, దయార్ద్రముగను పట్టణము మరియు పల్లెలకు ఏకభావముగలదై యున్నది ఈవిషయము మీరాష్ట్రమందేగాక రాష్ట్రేతరమందునహితము ప్రసిద్ధికెక్కియున్నది ఇట్టినిరుపమానమగు కాలములో సర్బరాహి కొరకుచేయు ఈకృత్యముల విమర్శింపవలసినది

కావున మనవిచేయుటయేమనగా, ఇకమీదట ఇట్టివిజరుగకుండునటులను, పటేలుపట్వారీలకు చట్టవిరుద్ధములగు ఆజ్ఞలు ఉన్నతోద్యోగులివ్వకుండునటులను, ఇకమీదట ఇట్టివి జరిగినచో కఠినముగ శిక్షింపబడుదురని సర్క్యులరు పంపిన మిక్కిలి కృతజ్ఞులము

వీరభద్రస్వామి కొత్తకొండ జాతరా

కరీంనగరజిల్లా హుజూరాబాదు తాలూకాలో చేరిన కొత్తకొండ, శ్రీ వీరభద్రస్వామి ఉత్సవము ప్రతి సంవత్సరము, పుష్యమాసములో సంక్రాంతి మూడురోజులతి వైభవముతో జరుగును నిజాంరాష్ట్రము అంధ్రులేగాక, బ్రిటిష్ ఆంధ్రులుగూడ అనేకులు ఈఉత్సవముతో అతిభక్తితో స్వామివారి సేవకై వచ్చుచుందురు.

జాతరాసందర్భములో శ్రీ స్వామిసేవకై వచ్చుభక్తులు కోడెలను అభరణములుగను, ద్రవ్యరూపముగను అర్పించుచుందురు కొన్నిదినములు, బియ్యము మంచిమాసకూడ గొప్పమొత్తముగా భక్తులుఅర్పించెదరు. కోడెలేగాకకూడ స్వామిపేర వదలుదురు. రాబడి అంతయు సుమారు ౫—౭ వేల రూపాయిలకును ఉత్సవము యమునకేగాక, సంవత్సరముపొడుగునను కొద్దిగొప్పరాబడి భక్తులవలన వచ్చుచుండును.

ఈదేవాలయము కమిటీ యాజమాన్య నిర్వహింపబడును, ప్రభుత్వమునుండి చట్టరూపకముగా అనుమతికూడా పొందియున్నది.

కమిటి ఏర్పాటుఅయినమండి జాతర ఏర్పాటు చక్కగా జరుగుచున్నది దేశదేశములనుండి వచ్చువారలకు అనేకవిధసౌకర్యములు చేయుచున్నారు పారిశుద్ధ్యత, నీటివసతులు, రాత్రివేళ వెలుగు బిజిలి దీపములతో కల్పింపబడుచున్నది గతవత్సరము ప్రదర్శనముకై ప్రత్యేక ఏర్పాటుచేసిరి కాని ప్రదర్శనము [నుమాయిష్] జరుగలేదు ఈసంవత్సరము వ్యవసాయప్రదర్శనముకై, వ్యవసాయశాఖవారితో సంప్రతించుచున్నటుల తెలియుచున్నది

కమిటి ఏర్పాటు అయినమండి దుకాణములకై గద్దెలు (రవుతులో) ప్రతిసంవత్సరము కొన్ని చొప్పున కట్టించుచున్నారు ఈసంవత్సరముకూడ గద్దెలనిర్మాణము జరుగుచున్నది దుకాణములకు నాలుగుప్రక్కలలో మురికిదొడ్లు కూడ తయ్యారు చేయించుచున్నారు.

కమేటికి అప్పుడప్పుడే నర్తకులు అనగా జాతరలో దుకాణములు పెట్టువారలనుండి తమతమ దుకాణములకై దరఖాస్తులు వచ్చుచున్నటుల తెలియుచున్నది

ఈదేవాలయ కమిటినిగురించి డివిజన్ ఆఫీసర్ యగు జనాబు మిర్జామహమ్మదు మెహది గారు ఎక్కువశ్రద్ధ తీసుకొనుచున్నారు. జనాబు తహశీలుదారుసాహేబు గారుకూడ కమిటీకార్యములందు శ్రద్ధగలవారై యున్నారు

ఈసంవత్సరము జాతరానుకచ్చేరిండ్లవారాలు కొందరు మాత్రాజాలో చేరునారలు తహశీలుకు దరఖాస్తులు పంపుచున్నటుల తెలియుచున్నది ఈరాబడి శ్రీస్వామివారి సన్నిధిలో నిర్మింపబోవు ప్రజోపయోగకరములగు పనులకు తోడ్పడునని నమ్ముచున్నారు

ఇట్లు
ఒక అభిమాని.

మోటరు గుంటలో బడుట

మహబూబునగరము ౨ మాఘ ౧౩

మొన్నటి శనివారంనాడు పైనికులు మరియు వారిసామానుగల నొక మోటారులారీ బెంగుళూరునకు వెళ్లుచుండెను వరిగి తాలూకాలోగల మాస్నిమియాగూడెము వద్ద ఆమోటారు సడకునుండిలోతగు నొకగుంటలో పడినది దీనిఫలితము ఒకనికాలువిరుగుట, మరికొందరికి సామాన్యమైన, బలమైనగాయములు తగిలినవి గాయములు తగిలినవారిలో ఒకసైనికుడు మరణించినాడు సుమారు ౧ గంటకే కు హైదరాబాదునుండి కరోకమోటారువచ్చి గాయపడినవారిని హైదరాబాదునకు చేర్చెను. మిగతవారిని సామానుతోసహా బెంగుళూరు నకు పంపబడెను.

గోలకొండపత్రిక, ఆంధ్ర, సారస్వత గ్రంథాలయము దినదినాభివృద్ధి యగుచుండుట

[విశేషము]

ఈగ్రంథాలయము కీర్తిశేషులైన గారి భవనములో స్థాపితమై, కారణాంతరములచే మూతపడినది ఆకారణములుకూడా అప్పటి గోలకొండపత్రిక పాఠకమహాశయులకు విదితమై యుండవచ్చును. తిరిగి అప్పటినుండి గ్రంథాలయమును పునరుద్ధరింపవలయునని యువకులు కొందరు ప్రయత్నించిరి. గాని వారి ప్రయత్నములు నిష్ఫలమగుచుండెను భగవంతుని కరుణచే శ్రీ ధాతనామసం॥ర దీపావళి మహోత్సవమునదినమున కొందరుయువకులుకలిసి గ్రంథాలయమును పునరుద్ధరించిరి, నాటినుండియు దినదినము గ్రంథాలయము అభివృద్ధియగుచున్నది అప్పుడే చాలాగ్రంథములు గ్రంథాలయమును అలంకరించినవి ప్రతిదినము గ్రంథాలయమునకు యువకులువచ్చి చదువుకొనుచున్నారు. ఈగ్రామములో ప్రతిసంవత్సరము కార్తీకపూర్ణిమనాడు దీపోత్సవము చేయుదురు. అనాడు ఈగ్రంథాలయమునకు క్రొత్తఎన్నికలు జరిగినవి

ప్రస్తుతము గ్రంథాలయమునకు వచ్చుపత్రికలు, ౧. ఆంధ్రపత్రిక [వార] ౨. గోలకొండ [ద్వివార] ౩ ప్రజామిత్ర [వార] ౪. విద్యామిత్ర [హిందీ—వార] ౫ నవ్యాలరాశి

ఈగ్రంథాలయమునకు విరాళములను పంపుచున్నాము గ్రామవాసులు కూడా గ్రంథాలయమునకుసహాయముచేయుటకుఅధికోత్సాహులైయున్నారు ఈనిలయమునకు ఇదివరలో అనేకములు చిక్కులు కలుగుటచే ప్రారంభములోనే అంతరించెను ప్రస్తుతము దేశములో భాషాభివృద్ధికి ప్రయత్నించుచున్న సమయములో గోకినేపల్లి రైతుయువకులు మేల్కొని గ్రంథాలయమును పునరుద్ధరించి ముఖ్యముగా భాషాజ్ఞానము లేనట్టిరైతులకు భాషాభివృద్ధికి ప్రయత్నించుచుండుట యెంతో సంతోషింపదగిన విషయము.

ఎన్నికలు

౧ మచ్చా జగయ్యగారు [అధ్యక్షులు]
౨ మచ్చా మల్లయ్యగారు [ఉపాధ్యక్షులు]
౩ చావా వేంకటకోటయ్య చౌదరిగారు [కార్యదర్శి].
౪, బుగ్గవీటి వెంకటప్పయ్య చౌదరిగారు [సహాయకార్యదర్శి]

కార్యనిర్వాహకసభ్యులు
చావా వెంటయ్య చౌదరిగారు.
మచ్చా నూరయ్య ,,
మచ్చా తిరపయ్య ,,
రావిళ్ల వెంకయ్య ,,
మచ్చా వీరయ్య ,,
కరవళ్ల గోపాలకృష్ణయ్య గుప్తగారు.
వేములలక్ష్మయ్య చౌదరిగారు.
మామిళ్లపల్లి జగ్గయ్య చౌదరిగారు, …
పర్యావుల రామయ్య ,,

రైల్వేబస్సులలో ఒకలోపము

నారాయణపేట, బహమన్ ౨౨—

రైల్వేబస్సులు

దేవరకద్రకు రైలుద్వారా హైదరాబాదు నుండివచ్చు మరియు హైదరాబాదునకువెళ్లు ప్రయాణీకులను తీసుకొనివచ్చుటకు దేవరకద్రకు స్టేషనువరకు కర్నూలుబస్సులు వెళ్లుచుండునవి నీ ఎన్నాళ్లనుండి మొరపెట్టుచున్నను ఇంతవరకు అమలు జరిగియుండలేదు ఇదియునుగాక ప్రస్తుతము నడుపబడుచున్న మోటారుబస్సులు చాలా చిన్నవిగాయున్నవి మిక్కిలి ప్రయాణీకులకు స్థలముచాలక మిక్కిలిబాధపడుచుందురు ఇదివరకటివలె పెద్దబస్సులు ముఖ్యమైయున్నవి.

మహబూబునగరు పాఠశాల

ఇక్కడనున్న మహబూబునగరు పాఠశాల వరకుమూ లో కాలకకాలము వేసవి సెలవులకు మూతపడినయుండి తిరిగి తెరవబడెను.

బిడ్డల

లివరు అండ్ స్ప్లీన్ వ్యాధులకు

లివర్ క్యూర్

వాడుడు. ఇది అమోఘమైన చికిత్స.

డాక్టరు జమి వెంకటరమణయ్యా,
లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,
మైలాపూరు, మద్రాసు

ఏజంట్లు,
డి. జె. పరెక్ & కో,
సికందరాబాదు.

శైలుప్రమాదము

౪ గురు మనుష్యులు చనిపోయిరి, పదిమందికి గాయములు

౩౧-౧౨-౩౬ తేది ఉదయము 3 గంటలకు జనమాటర్ స్టేషన్లో లోకల్ ట్రెయిన్ సికింద్రాబాదు నుంచి పరిగె వచ్చుచుండగా పక్కనే వున్న శైలు బండ్లలో పడిపోయెను. బండ్లు కొన్ని పెట్టెలు నలిగిపోయినవి. అనేక ప్రయాణీకులు చనిపోయిరి. మరియు గాయపడిన వారిని సికింద్రాబాదు ఆస్పత్రికి తీసుకుపోయిరి. ఈ ప్రమాదమునకు కారణము యింకను తెలియదు. రెండు గంటలలో దారి బాగుచేసి రాకపోకలకు వీలు కలుగజేయబడెను.

చీఫ్ కమర్షియల్ మేనేజరు
హి ఘ వ నైజాం స్టేటు రైల్వే
సికింద్రాబాదు

విద్యాశాఖవారి బహుమాన గ్రంథములు

విద్యాశాఖయొక్క పాఠ్య పుస్తక నిర్ణయ కేంద్రసంఘము (సదర్ మజ్లిస్ ఇంతెఖాబె కుతుబు) వారు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమానములొసగుటకుగాను మౌల్వీ అబ్దుస్సలాం (జని) బి ఏ, గారిచే రచియింపబడిన "చహర్ షాకె హికాయత్" (పద్యములు) గుల్జారె అత్ఫాల్ (పద్యములు) మరియు "గుల్జారె అత్ఫాల్" [వచనము] ను ఆమోదించిరి

రాకపోకలు

హైదరాబాదు హరిజన సేవక సంఘాధ్యక్షులగు శ్రీయుత బి. నారాయణరెడ్డిగారు ఢిల్లీలో జరుగనున్న అఖిల భారత హరిజన సేవక కేంద్ర సంఘపు సమావేశములో పాల్గొనుటకు వెళ్లిరి

ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘ ప్రధాన కార్యదర్శియగు శ్రీయుత బాపినీడు గారును సహాయకార్యదర్శియగు శ్రీయుత సూర్యనారాయణమూర్తి గారును త్వరలోనే హైదరాబాదునకు రాగలరనియు, అత్రత్య హైదరాబాదు హరిజన సేవక సంఘము యొక్క సేవావిధానమును పరిశీలింతురని తెలియుచున్నది

ధాన్యపు పైరుల అభివృద్ధి

హైదరాబాదు వ్యవసాయశాఖవారి పక్షమున వ్యవసాయ శాస్త్ర సంబంధ అధికారియై ప్రసిద్ధుడగు మిస్టర్ అర్గనెన్ భారతీయుగారిచే "హైదరాబాదులో ధాన్యపు పైరులలో అభివృద్ధిగాలను శక్తిక్రింద ఒక ఉపన్యాసము బ్రాడ్ కాస్టు చేయబడినది (అనగా వారా ఉపన్యాసమును ఓ క పత్రమునద్ద చదువుటచే అది దూరమునకు వినిపించును)

సమాధికై రు ౩౦ రూ గ్రాంటు

ప్రధానామాత్యుని మంజూరు

సుల్తాన్ షాహి గోలకొండ [సమాధి] బుజార్గు యొక్క పెండిద్వారములు మొదలకు వారికి గాను రు ౧౬–౮–౫లును, వరండా మొదలకు వారికి గాను రు ౧౫౩౦౦లను ప్రధానామాత్యులవారు అనుమతించిరి

పురపాలకసంఘ

అసాధారణ సమావేశము

హైదరాబాదు పురపాలక సంఘమువారు ౧౩–డిసం రు ౨౫ వ తేదీ శ్రీయుత రాయె మహబూబ్ కరణ్ లాలుగారి అధ్యక్షతన అసాధారణ సమావేశమొకటి గావించి వైస్ ప్రెసిడెంటు (నిష్పచ గార్చ్య శ్రము) నగరరక్షక శాఖవారి పరము చేయుటకు తీర్మానించబడెను

నోటీసు

[శ్రీ శ్రీ రాజా రాజ్యాక్ రాజా శివరాజ్ ధర్మవంతు గారి సదరు కార్యాలయ కమిటీ పక్షమున)

బనాం బోరుకంటి నారాయణ వా కాయన్న సాకిన్ మౌజే లక్నార ము తాలూకా గర్భి జిలే అత్రాపుబల్దా (సర్ఫేఖాసుముబారిక్)

యిందువలన తెల్పుట యేమనగా అబ్కారి మామిలా అసగా తాటిచెట్లు మరియు బైతక్ మవుజే పశేలు గూడెం బాబతు రు ౪౫౭-౧-౮ లలా, మవుజే కోలం పేట బాబతు రు ౫౨౩-౫-౮ లును, మొత్తము రు ౧౩౮౦–౬–౮ లు నీనుండి దాఖల్ కావలసియున్నది, దీని విషయమై మామిలా కాలోనిదగు తహసీలు అమీరుపేటనుండి హెచ్చరించి కూడా యున్నారు కానిరూపాయీలు చెల్లించలేదు. ఇందుచే తిరిగి ఒక వారము దినములు చివర గడువు యిచ్చుచున్నాము. రకము చెల్లించకపోయిన తీరుకు చారేకార్ ఖానూను ఎక్స్ట్రా చేయబడును దీనికగు ఖర్చులు నీపై మోపా రపడియుండును ఫఖ్తు తా॥ ౧౩౪౬ ఫ బహామన్ ౨౬ వ తేది

మోతేమదు కమిటి

గోలకొండపత్రిక

ధాతనామ సం॥ మార్గశిర బ॥ ౪

గురువారము

ఫెడరేషనుప్రభుత్వప్రకటన

మ ఘ వ. నిజాంప్రభుత్వమువారు రాగల ఫెడరేషనులో హైదరాబాదు సంస్థానము చేరుటనుగురించి తమకును బ్రిటిషు ప్రభుత్వమువారికిని మధ్య నడచుచున్న రాయబరములలో తమయందు ప్రజలకు విశ్వాసముండుట అవసరమని గ్రహించుట సంతోషకరమైన విషయము ఫెడరేషనులో సామాన్యముగ సంస్థానములు చేరుటనుగురించి బ్రిటిషిండియాలోని కొన్నిపత్రికలలో చాల దుమ్ము దుమారము రేగియుండెను మన రాష్ట్రమునందు [illegible] స్థానికపత్రికల [illegible] ఫెడరేషనులో చే[illegible] ఆక్షేపణలు చే[illegible]యు, మనరా[illegible] విషయ పరి[illegible]కు ఆందోళన [illegible] రాజనీతిపరిజ్ఞా[illegible] ఇట్టిప్రాతల [illegible]ాలభావ[illegible] ప్రజాభిప్రాయ మిట్లు అరక్షితమైయుండ, బ్రిటిషుప్రభుత్వమునకును దాని సామ్రాజ్యభూమిలోచేరిన మనసంస్థాన ప్రభుత్వమునకును మధ్య పరిష్కరించబడవలసినదై, ఎన్నియో చిక్కులతో గూడిన ఫెడరేషను సమస్యనుగూర్చి కృషిచేయుచున్నవారలకు శాంతియుండజాలదు కనుక మొదట ఆందోళితమైయున్న ప్రజాభిప్రాయమును శాంతింపజేయుట అవసరమయ్యెను

స్థానికపత్రికలలో ఫెడరేషను చర్చలు లేచినప్పుడు,ప్రభుత్వమువారలను అధికారముపొంది, ప్రకటనశాఖాధ్యక్షులగు మిర్జాఅలియార్ ఖాన్‌గారు అచర్చలవలన ఫెడరేషనువిషయమై గలుగుటకు అవకాశముండిన అపోహలను తొలగించుటకై రెండుమూడు వ్యాసములను ప్రకటించియుండిరి అటుతర్వాత ఈ ఫెడరేషనుచర్చ స్థానికపత్రికలలో ప్రాముఖ్యత వహించలేదు కాని,బ్రిటిషిండియాపత్రికలలోను లండనుపత్రికలలోను ఆచర్చలువదలలేదు అందు ప్రకటించబడుచుండిన చర్చలు చాలమట్టుకు స్థానికప్రజాభిప్రాయమునకు ఆందోళనము కలగించునట్టివే యైయుండెను. వర్తమానపత్రికలు మాత్రము ఊరకుండునా? ఇవి మావచ్చినట్లు తెక్కలతో నెగురుచుండుట వాటి ప్రకృతి. కనుక ఈకొందఱు హైదరాబాదు ప్రజాసేవకులు మ. ఘ వ ప్రభువుగారి కలకత్తాప్రయాణములో ఫెడరేషను సంబంధమైన రహస్యమేమో యున్నదని ఆందోళన చెందకుండలేకపోయిరి చీటికిమాటికి ప్రభుత్వమునకు ఈవిషయమై విసుగుకలిగించుట బాగుండదు కాని ఇంతవరకు ప్రభుత్వముతో ప్రజాభిప్రాయమును ఎవరునుగాని సముఖమున మాట్లాడియు డవంచుకలనను, ప్రభుత్వమువారే ఇదివరకు ఫెడరేషను విషయముయొక్క తుదిపరిష్కారమునకు పూర్వము ప్రజాభిప్రాయప్పష్టి కనుగొనబడునని వాగ్దానమిచ్చియుండుటచేతను మౌల్వీ అక్బరలీఖాన్ మున్నగు ప్రజాహితసేవకులు, ధైర్యముచేసి ఫెడరేషనుసమస్యకై ఏర్పడియున్నట్టి రాజ్యాంగ సంఘసభ్యులను దర్శించుకొని తమకు కలిగిన ఆందోళనముచెప్పి, ప్రభుత్వమువారు పూర్వమొసగియుండిన వాగ్దానమును జ్ఞప్తిచేసిరి ఇట్టి సందర్భములో ప్రజాభిప్రాయ మెరుంగుటకు శాసన ప్రతిష్ఠాపితములగు ఇతర సౌకర్యములు లేని మనరాష్ట్రమందు ప్రభుత్వమువారు ఊరకుండగలరా? అట్లు నిర్లక్ష్యముచేయు ఉద్దేశ్యముకూడ మన ప్రభుత్వమువారికి లేదు కనుక ప్రజల హృదయాందోళనను శాంతింపజేసి, వారల విశ్వాసమును నిల్పుకొనుటకై ప్రభుత్వమువారు ఒక వాజ్మూలమును ఆ వచ్చినరాయబారుల కొసగిరి మ మ వ నిజాంప్రభువుగారు రాయబారులప్రార్థనను ఆవాఙ్మూలము కోపహా పత్రికలలో ప్రకటింపజేయుటకు అనుగ్రహించిరి ఇందుకై ప్రజలందఱును ప్రభువుగారియెడ ఎంతో కృతజ్ఞులైయుండగలరు వారి అనుగ్రహములేనియెడల, ప్రభుత్వమువారి అంతముఖ్యమైన ఆసమాధానమును ప్రజలు తెలిసికొని సంతోషించుట కవకాశము ఉండకపోయెడిదేమో!

ఈప్రకటనయందు ప్రభుత్వమువారు ఈసంస్థానము ఫెడరేషనులో చేరుటయే మంచిదని నిశ్చయించుకొనియున్నట్లు స్పష్టముచేయబడినది ఫెడరేషనులో చేరుటవల్ల కలుగు లాభములవిషయమై ఎవరికిని అక్షేపణ యుండజాలదు కాని దానికిగాను మన టప్పాఖానాలను, మన రైల్వేలను, మన సుంకములను మన రాష్ట్రముయొక్క అవసరములకు తగినవిధిమున మన యిష్టమువచ్చినట్లు వినియోగించుకొను హక్కు చాల సంకుచితమగునను భయము తద్విషయముల పరిజ్ఞానముగల రాష్ట్రీయులకెవరికైనను ఆందోళనను కలిగించును ఆట్టిభయము నిరాధారమని ఈప్రకటనయందు విశదముగ, ఖండితముగ చెప్పబడినది అంతేగాదు, ఫెడరేషనులో మనరాష్ట్రము చేరుటవలన మన ప్రభుత్వముయొక్క ఆర్థికస్థితి తారుమారు అగునేమోయను భయము కూడ పరిశోధన సగాని పెట్టుకొనుట అవసరములేదనియు, ప్రభుత్వమువారు [illegible] స్వాతంత్ర్యమునకు భంగము [illegible] మన్నన ప్రతిష్ఠ కించపగలరనియు [illegible] టన దృఢముగనమ్మకమును కలిగించుచున్నది ఇంతటితోకూడ నాటక, ఆర్థిక ఏపరిష్కారమునకుపూర్వము ప్రభుత్వమువారు ఏదుటిపక్షముతో కలిసి సమాధానపరచుకొన్న అంశములన్నియు ప్రజాభిప్రాయార్థము వివరముగా ప్రకటించబడునను పూర్వవాగ్దానము స్థిరపరచబడినది ప్రభుత్వమువారిప్పుడు జరుగుచున్న ఫెడరేషను ఆలోచనల వివరములను ఇప్పుడే ప్రకటించలేకున్నప్పుడు, ఇంతమాత్రమైనను ప్రకటనచేయుట ప్రజల విశ్వాసమును తమపక్షమున నిల్పుకొనుటకు ఎంతో ఉపకరించగలదు ఇటీవల వైస్రాయియొక్క ప్రత్యేకప్రతినిధి హైదరాబాదు నగరమునకు వచ్చినది ఫెడరేషనువిషయముగ ఒడంబడికపత్రముపై సంతకము పెట్టించుకొనిపోవుటకు గాదనియు, ఫెడరేషనులో ఈసంస్థానము చేరువిషయములో గల సాధకబాధకములనుగూర్చిన సందేహానుమానములను తీర్చుటకుమాత్రమే వచ్చియుండెను కావున వారితోజరిగిన సంభాషణలు ఏపక్షమునుగాని బంధించజాలవనియు, ప్రభువుగారు కలకత్తాకు పోవుచున్నదికూడ ఫెడరేషను పరిష్కారముకొఱకు కాదనియు విస్పష్టముగ చెప్పబడినమాటలు వివిధానుమానచలితములైన ప్రజాభిప్రాయమునకు ఊరట గల్గించగలవు

నైజాంరైల్వేలో ప్రమాదము

సెం ౮౩ ప్యాసెంజరు ప్రమాదవిషయము లో నేడు సాయం ౪ గంటలకు తెలిసినది [illegible] ప్రయాణికులకు పెద్దగాయములు వారు పర్లివైజ్యానాథ్ అస్పత్రిలో బాగుచున్నారు ౭ గురికి చిన్నగాయాలు వారు కట్లుకట్టించుకొని తమఊళ్లకు పోయినారు

స్పెయినులోయుద్ధము

జర్మనినావను స్పెయినుప్రభుత్వమువారు స్వాధీనపరచుకొనుట

బెర్లిను, డిసంబరు ౨౭ — బిల్బావోరేవునకు కొంచెము దూరముగనున్న "డిపాలెన్" అను జర్మని నావను స్పెయినుప్రభుత్వపు యుద్ధనావల అధికారులు స్వాధీనపరుచుకొని బిల్బావోరేవులోనికి తీసికొనిపోయిరని ఒకవార్తవచ్చినది ఆస్వీకరణ విడుదలచేయుటకై జర్మనిప్రభుత్వమువారు తగువేర్పాటులు గావించుచున్నారని ప్రకటింపబడినది ఈస్వీకరణమునందు గూఢసామగ్రి ఏమియులేదనియు ఆయినను స్పెయిను ప్రభుత్వమువారు ఈనావను స్వాధీనపరచుకొనిరనియు తెలియుచున్నది ఇప్పటికే స్పెయినుసముద్రమునందు ౫ జర్మని యుద్ధనావలున్నవి

విడుదల

కుదరక స్పెయినుప్రభుత్వమువారు అక్షీకరించిననావను విడిచివేసిరి కాని జర్మని అధికారులచే ఆ [illegible]లోనుండిన ఒక స్పెయిను యోధుని పట్టుకొనబడినాడు దీనిపై ఇంకేమి గందరగోళముగునో!

[illegible]

[illegible] ఈనావలో [illegible] [illegible] ఆవిషయము [illegible]

టాంజియరులో అల్లరి

౨౭ డిసంబరునాడు జాతీయమతి అధికారమున్న [illegible] ప్రదేశములో [illegible] యన్ అను స్థలమున కొన్ని ఆలయములో ౧౦౦ మంది జటలీశాఖలోద్యోగులు ప్రవేశించి కొన్ని గదులను మున్నగువాటిని బైటకుబేసి, కొన్ని గంటలకాలము అల్లరిచేసిరి ఆపత్రికలలో ఇటలీని దూషించువ్యాసముండెనట

"పునర్వివాహ సంస్కారము"

బొల్లారం [ద.] ఆర్యసమాజ అధిపత్యమున తేది ౧౮ డిసంబర్ గురువారం సాయంకాలము ౬ ఘంటలకు వైదికసంస్కారము జరిగెను వరుడు వధువు ౩౪ సం॥ యొక్క వధువు కరమేశ్వరీబాయి ౨౦ సం॥ యొక్క వీరివివాహము తిర్మలగిరిబజారు, శ్రీయుత డాక్టర్ సి ఆర్ రామకృష్ణారెడ్డిగార్లు "వేదాంతరత్న" యమ్ డి పాచ్ [సెక్రెటరీ ఆర్యసమాజము బొల్లారం]గారు పౌరోహిత్యము వహించిరి ఈసభ్యమునకు శ్రీయుతులు పంచకంటి వీరయ్యగుప్తగారు, అనెల రాజయ్యగుప్తగారు వేముల అక్కినారాయణగుప్తగారు, రా కా వాసుదేవ మొదలియారుగారు మొదలగు సంస్కర్తలందరును పాల్గొనిరి సంస్కారము సాయంత్రము ౮ ఘంటలకు సమాప్తపూర్వకముగా ముగిసెను

ఇట్లు

కె యల్ గణేషన్

అసిస్టెంట్ సెక్రెటరీ

ఆర్యసమాజము బొల్లారం (ద)

అద్భుతశక్తిప్రదర్శనము

హైదరాబాదు నగర రక్షకశాఖాధ్యక్షులగు నవాబు రహమతుయార్జంగు బహద్దరుగారి అధ్యక్షతన ౧౨౪౬ ఫసలి ఇస్ఫందారు ౪ వ తేది (జనవరి ౭ వతేది ౧౯౩౭) బుధవారమునాడు బ్రహ్మచారి రవీంద్రకుమారజీగారు ౧౦ గంటల వరకు భూమిలో పాతిపెట్టబడుట, విషలేహనం తినుట మొదలగు అద్భుతశక్తిప్రదర్శనము సుల్తాన్‌బజారు [హైదరాబాదు] లో కంద స్వామి మార్కెటుకు సమీపమునగల రఘునాథబాగులో ప్రదర్శింతురు ఉదయము ౧౦ గం లనుండి రాత్రి ౧౦ గం ల వరకు ... ౧౦ గంటలు భూమిలో పాతిపెట్టబడుట ... ఉచ్ఛ్వాసనిశ్వాసములు లేకుండుట మొదలగునవి ప్రదర్శించబడును టిక్కెట్లు మొదటితరగతి రు ౧ ... రెండవతరగతి రు ... మూడవతరగతి రు ... టిక్కెట్లుగలవు దీనిపైవచ్చుద్రవ్యము గురుకులము మొదలగు సేవకసంస్థలకు సహాయార్థము వినియోగించబడును

రామమందిరమునకు దొంగలు

ప్రధానామాత్యుని మన్నింపుకై

గోలిగూడెము (హైదరాబాదు) లోగల రామమందిరము [illegible] ఎవరో దొంగలు [illegible] [illegible] ప్రధానామాత్యులవారికి [illegible]

దొంగనోట్ల అభియోగము

[illegible]

అఖిలభారత కాంగ్రెసు ౫౦వ మహాసభ

సభాచర్యల వివరములు

మొదటిసమావేశము

తిలకునగరము డిసంబరు ౨౭ —

నేటిసమావేశము సాయంత్రము ౪½ గంటలకు ప్రారంభమై ౯ గంటలవరకు జరిగినది ప్రతినిధులు, ప్రేక్షకులు, ఆహ్వానసంఘసభ్యులు మున్నగువారందరను లక్షమందియుండిరి ఒక్కొక్కసభ్యుడు ౧౦ నిమిషములకంటె యెక్కువగా మాటలాడకూడదని నెహ్రూగారు చేసిన నిర్ణయమునకు సామ్యవాదులు కూడా సమ్మతించిరి గాంధిగారు అందరితో పాటు సభకు వచ్చియుండలేదు సభకు రాజాలనిగాంధి ప్రపంచమునందలి విదేశములనుండి పంపిన సందేశములను కార్యదర్శియగు కృపాలినిగారు చదువుచుండగా గాంధిగారు శ్రీమతికస్తూరిబాయిగారితో సహా నిశ్శబ్దముగా సభాశాలలో ప్రవేశించి వేదికపైకి వచ్చువరకు ఎవ్వరికి తెలియకుండెను మహాత్ముడు ప్రవేశించగనే "మహాత్మాగాంధీకి జై" అను ధ్వనులు మిన్నుముట్టెను అంతట మాలవ్యాగారు మహాత్మునకు చేయూతనిచ్చి తోడ్కొనిపోయి నెహ్రూగారి ఒక ప్రక్కను మహాత్ముని, రెండవప్రక్కను తాను ఆసీనులైరి

అప్పుడు అధ్యక్షులవారు ఆంగ్లమున ముద్రించబడిన వ్యాసమును ప్రక్కనబెట్టి హిందీభాషలో ౧౫ నిమిషములు ఉపన్యసించిరి

మొదటిరోజు సమావేశమున మొత్తము ౭ తీర్మానములు ప్రవేశపెట్టిరి ఈక్రింది ౬ను అధ్యక్షునిచే నుపపాదింపబడెను ౧ స్వర్గస్థులను గూర్చి ౨ ప్రపంచశాంతి మహాసభ ౩ బర్మావిభజనము ౪ స్పెయినువిప్లవము ౫ ప్రత్యేకింపబడిన ప్రాంతములు, ౬ సహజ ఉపద్రవములు యుద్ధప్రమాదమును గూర్చిన ౭వ తీర్మానమును నరేంద్రదేవుగారు ఉపపాదించిరి సరిహద్దురాష్ట్రమును గూర్చి తీర్మానమును భూలాభాయిగారు ఉపపాదించిరి

మొదటి ౬ తీర్మానములును ఏకగ్రీవముగ నామోదించబడినవి ౭వ తీర్మానముకూడ ఏకగ్రీవముగ నామోదించబడెను సరిహద్దురాష్ట్రవ్యవస్థలనుగూర్చి భూలాభాయి దేశాయిగారొక తీర్మానము ప్రవేశపెట్టిరి దీనిపై శార్దూలసింగుగారు బలపరచిరి తీర్మానమేకగ్రీవముగ నామోదించబడెను అంతటితో నాటిసమావేశము ముగిసెను

రెండవ సమావేశము

కాంగ్రెసుమహాసభ తిరిగి ౨౮ డిసంబరు నాడు మధ్యాహ్నము ౪ గంటలకు సమావేశమయ్యెను ఆసాయంకాలముతో సభముగియునని తెలిసి పూర్వదినముకంటె ఎక్కువమంది ప్రేక్షకులువచ్చి సాధ్యమైనంతత్వరలో కార్యక్రమమును ముగించుటకు అందరును యత్నించిరి అధ్యక్షుడును ఇతరులతో సంప్రదించి ఉపన్యాసకులకు అనవసర దీర్ఘప్రలాపములను మానుటకై హెచ్చరించిరి

తీర్మానములు

౧ ఖండాంతరములయందలి భారతీయులు ౨ గనిప్రమాదము, ౩ బెంగాలు—భాగపూరు సన్నివేశములు ౪ డిటన్యూలు [అనగా విచారణలేక జైలులో అనుమానముపై చిరకాలముగా నుంచబడినవారు] ౫ కాంగ్రెసుఅంగనిర్మాణము—శాసనసభా కార్యక్రమముతో సన్నిహిత సంబంధము, ౬ అవసరమైనచో కాంగ్రెసు ౧౯౩౫ లేదిని డిసెంబరునుండి గనుకొనుటకు మరల్పుటకు కాంగ్రెసు స్థాయిసంఘము వారికధికారమిచ్చుట — ఈవిషయములకు సంబంధించిన తీర్మానములను అధ్యక్షుడు ప్రతిపాదించెను మొదటి అయిదును ఏకగ్రీవముగ ఆమోదింపబడెను కాని ఆరవతీర్మానమునకు ఆక్షేపములరాగా అధ్యక్షుడు దానిని ప్రతిపాదించుటయే వదలుకొనెను దానిపై ఆతీర్మానమును గాడ్గీలుగారుపపాదించిరి యస్ సుబ్రహ్మణ్యంగారు (తమిళనాడు) సాధారణముగా కాంగ్రెసుమహాసభ డిసెంబరులో జరుగవలెను కాని ప్రత్యేకసందర్భములలో కాంగ్రెసు స్థాయిసంఘము వారు మరియేమాసమందైనను జరుగునటుల నిశ్చయించవచ్చునను అర్థమువచ్చు సవరణ తీర్మానమును ప్రతిపాదించిరి గాడ్గీల్‌గారి తీర్మానము అధిక సంఖ్యాకులచే నామోదించబడెను

ప్రభుత్వమువారు వ్యక్తులహక్కులను అణచివేయుటను గూర్చిన తీర్మానమును పండిత గోవిందవల్లభపంతుగారుపపాదించిరి ఏం ఎస్ అనీగారు — మహారాష్ట్రభాషలో బలపరచిరి ప్రొఫెసర్ గంగాధరరావు చక్రవర్తిగారు ప్రసంగించిరి తీర్మానమేకగ్రీవముగా ఆమోదించబడెను

ఎన్నికలు—ప్రజా ప్రతినిధిసభలు అను విషయమునకు సంబంధించిన తీర్మానమును బాబు రాజేంద్రప్రసాదుగారుపపాదించిరి కాంగ్రెసు తీర్మానములో చెప్పబడిన నవభారతము సామ్రాజ్యవాదతత్వముతో పోరాటమునుండి సాధ్యములుకావలెనను అర్థముగల సవరణను సూచించిరి సర్దారు శార్దూలసింగుగారు మంత్రిపదవుల నంగీకరణను సూచించుచు సవరణను ప్రతిపాదించిరి ఇదేప్రధానోద్దేశ్యముతో కొన్ని మార్పులుగల ఇంకొకసవరణను ౮ రాజ్యపసాదు సాగేనాగారు ప్రతిపాదించిరి సత్యమూర్తిగారు మంత్రిపదవిస్వీకరణను ఖండించుచు సవరణలను ప్రతిఘటించుచు అసలుతీర్మానమును సమర్థించిరి ఏస్ ఎం జోషీగారు శార్దూలసింగుగారి సవరణను సమర్థించిరి అమరసింగుసైగల్‌గారు దానిని ప్రతిఘటించిరి శంకరరావుదేవుగారు అసలుతీర్మానమునే బలపరచిరి రాజేంద్రప్రసాదుగారు అసలుతీర్మానముపై చేయబడిన ఆక్షేపణలకన్నిటికి క్లుప్తముగ సమాధానమిచ్చిరి అప్పుడు ఓట్లుదీసికొనగా సవరణలన్నియు ఓడెను, అసలుతీర్మానమే ఆమోదించబడెను

రాష్ట్రములలో శాసనసభల ఎన్నికలు ముగిసినతర్వాత ఒకజాతీయ మహాసభను ఏర్పరచు విషయమైన తీర్మానము అధ్యక్షునిచే ప్రతిపాదింపబడి ఏకగ్రీవముగ నామోదించబడెను

గాడ్గీలుగారు రైతులసమస్యను గూర్చిన తీర్మానమును ప్రతిపాదించ భూలాభాయి దేశాయిగారు బలపరచిరి అదియు ఆమోదించబడెను

ఎన్నికలలో గెల్వన కాంగ్రెసుకు ఇచ్చుటకై దేశీయులను ప్రార్థించు తీర్మానమును వల్లభాయిపటేలుగారుపపాదించగా గంగాధరరావు దేశపాండేగారు బలపరచిరి తీర్మానమామోదించబడెను

మొత్తముమీద ఈరోజు ౧౪వ తీర్మానములామోదించబడెను

అధ్యక్షులవారి అంత్యోపన్యాసము అధ్యక్షునిగూర్చిన ప్రశంసోపన్యాసము అహ్వానసంఘాధ్యక్షుని కృతజ్ఞతావందనములును ముగిసినపిమ్మట జాతీయగీతములతోను, జయఘోషములతోను సభముగిసెను

౫౧ వ కాంగ్రెసుమహాసభ గుజరాతునకు ఆహ్వానించబడినది

కాంగ్రెసు క్రొత్త కార్యకారిణిసంఘ సభ్యులు

ఖాను అబ్దుల్ గఫార్ ఖాను గారు

సరోజినీదేవి గారు

వల్లభాయి పటేలుగారు

రాజేంద్రప్రసాదు గారు

భూలాభాయి దేశాయిగారు

౧ సర్దారువల్లభాయిపటేలుగారు (గుజరాతు) ౨ బాబు రాజేంద్రప్రసాదుగారు (బీహారు) ౩ ఖాను అబ్దుల్ గఫారుఖాను గారు (సరిహద్దురాష్ట్రము) ౪ శ్రీమతి సరోజినీదేవిగారు (బొంబాయి) ౫ మౌలానా అబ్దుల్ కలాం ఆజాదుగారు [బెంగాలు] ౬ సేటుజమునాలాలు బజాజు [మ॥రా] ౭ ఆచార్య కృపాలినీ గారు [సం॥రా] ౮ భూలాభాయిదేశాయి [గుజరాతు] ౯ నరేంద్రదేవుగారు [సం॥రా] ౧౦ అచ్యుతపట్వర్థనుగారు [మ॥రా] ౧౧ శంకరరావుదేవుగారు [మ॥రా] ౧౨ శరచ్చంద్రబోసుగారు [బెంగాలు] ౧౩ గోవిందవల్లభపంతు గారు [సం॥రా] ౧౪ జయరాందాసు దౌలతురాం గారు [సింధు] ౧౫ పండిత జవహర్‌లాలు నెహ్రూగారు (సంయుక్త రాష్ట్రములు)

హైదరాబాదు సివిలు సర్వీసు

౨౬ డిసెంబరు ౧౯౩౬ నాడు ప్రారంభమగు హైదరాబాదు సివిలుసర్వీసు పోటీపరీక్షలో పాల్గొనుటకై తుదకు వందమంది అభ్యర్థులను గ్రహించిరి ఇందులో ఇప్పటి మహమ్మద్ ఖాను అనువారి వయస్సు సరిపోనందున ఎంపిక చెప్పలేనట్లు తెలియుటచే వినిమయ ద్యోగము కమిటీవారు వారిని పోటీపరీక్షకు రానియ్యనందున వారికి బదులు వారిస్థానమున నియమింపబడిన మొదటివారు మీర్ రహమతలీ అను పేరుగలవారని పోటీపరీక్షలకమిటీ—అధికారుల ప్రభుత్వ శాఖవారు ప్రకటించిరి

దక్కనువైశ్యరను క్రొత్తపత్రిక

స్థాపనము

గూటి కోర్టు

జవ్వాజి సుబ్బరాయ సెట్టిగారిట్లు తెల్పుచున్నారు

నిజాంరాష్ట్రమందలి మూడులక్షలసంఖ్య గలిగిన వైశ్యసంఘముల ఆర్థికాభివృద్ధిని సేవ జేయ "దక్కను వైశ్య" ను పేరుతో పక్షపత్రికనొకదానిని బాగుగా మూడి ప్రకటించుటకు కొందరి మిత్రుల ప్రోత్సాహముపై నిర్ణయము చేయబడినది డిసెంబరు ౧౫ నుండి నే పత్రిక వెలువడగలదు

హైదరాబాదు నగరమున పేరు పొందిన సువర్ణ స్వర్ణకుశలావేటకు ౧ శేట్ గారి స్మారకార్థముగా వారి అనుభవ సందర్భమున వారిమరణమును, స్వీయాభివృద్ధి ఉదారహృదయులని ప్రసిద్ధులైన వెంకయ్యశ్రేష్ఠిగారు దక్కను వైశ్య పత్రిక ౧౧-౧౦-౦ ను బహుమానముగా ఇచ్చుట వారి ఔదార్యము వారిగుణగణములకు సంకేతమనుటను చెప్పదగును శ్రీ వెంకయ్యశ్రేష్ఠిగారి ఆయురారోగ్యభాగ్యములను ప్రసాదించ భగవానుని ప్రార్థించుచున్నాము

సైకిలువీరుని అపజయము

౧౯౩౬ డిసెంబరు ౨౧వ తేదీని సైకిలుఖానాలో సైకిలుమీద ప్రయాణము చేయుచుండిన పీటర్ నావాగర్ ప్రస్తుతము ౧౦౦ గంటలు నిర్ణయించుకొనెను కాని ౮౪ గంటలతర్వాత సైకిలును వదలి అనారోగ్యము బాగుగానే యున్నది

విజయనగర సామ్రాజ్య స్మారకోత్సవము

ప్రథమదిన కార్యక్రమము

హంపి, డిసెంబరు ౨౭.

విజయనగర సామ్రాజ్య స్మారకోత్సవముల ప్రథమదినపు కార్యక్రమము నిన్న సాయంకాలము అత్యంతవైభవముతో రగంటలకు ప్రారంభింపబడి, రాత్రి ౧౧గంటలకు ముగిసెను. ఈకార్యక్రమ మంతయు మహోత్సాహముతో జరిగెను.

మహోత్సవము జరుగు స్థలము విజయనగర సామ్రాజ్యపు రాజధానియగు హంపి. శ్రీకృష్ణదేవరాయలు విద్యారణ్యస్వామి నిర్మించిన రాజప్రాసాదములు, దేవాలయములు మున్నగునవి నేటికిని చూడవచ్చును. వేదికపై పుష్పమాలాలంకృతమై ప్రత్యేక సభ జరిగెను. సుమారు ౫౦౦౦ జనము హాజరైరి. సాయంకాలము మూడుగంటలకు సభకు చేరుకొనిరి. అనేకరాష్ట్రముల నుండి నాయకులు, రాజులు, పండితులు ఎన్నోవిధముల వచ్చిరి. కర్ణాటక ప్రాంతము నుండి బెంగుళూరు, మైసూరు, బళ్లారి మున్నగు స్థలముల నుండి ప్రజలు వచ్చిరి.

ఉపన్యాసము లెక్కువభాగము కన్నడ భాషలో జరిగెను. రగంటలకు మేళ వాద్యములతో అతిథులను శంకరాచార్యస్వాములు సభాస్థలమునకు తీసుకొని వచ్చిరి.

ప్రార్థనాగీతముతో సభ ప్రారంభింపబడెను.

అహ్వాన సంఘాధ్యక్షులగు వి. బి. పాటిల్ గారు పిమ్మట తమ అహ్వానసంఘోపన్యాసము గావించిరి.

అహ్వానసంఘోపన్యాసానంతరము, శ్రీ శంకరాచార్యులవారి ఆశీస్సును స్వీకరించి, అధ్యక్షుని ప్రతిపాదించుచు పలువురు ప్రముఖులు మాట్లాడిరి. మైసూరు, మహారాష్ట్రము, ఉత్తరహిందూస్థానము, తమిళనాడు, ఆంధ్రదేశము, వారి ప్రతినిధులు ఉపన్యాసము లిచ్చిరి.

పిమ్మట సందేశములు చదువబడెను. స్మారకోత్సవమునకు జయము కాంక్షించుచు సందేశములు పంపినవారిలో మైసూరు దివాను సర్ మీర్జా ఇస్మాయిల్, చిత్రదుర్గ, శ్రీ రామస్వామి అయ్యరు, పట్టాభి సీతారామయ్య, చింతామణి, యమ్. ఆర్. జయకర్, పార్థసారథి, శ్రీనివాస అయ్యంగార్ మొదలగువారు కలరు.

అధ్యక్షోపన్యాసము ప్రారంభించగనే సభయందు జయజయధ్వానములు చేయబడెను. విజయనగర సామ్రాజ్యము హిందూ సంస్కృతికి, కళలకు, విద్యలకు ఆశ్రయమై యుండెను. ఆ సామ్రాజ్య గౌరవము నేటికిని మనకు మార్గదర్శకముగా నుండవలెనని అధ్యక్షులు తెలిపిరి. పిమ్మట ఆ సభ యందు అధ్యక్షుని ఉపన్యాసము ముగిసెను.

అధ్యక్షులు పిమ్మట తమ అధ్యక్షోపన్యాసమును మొదట కన్నడభాషయందును, పిమ్మట ఇంగ్లీషులోను ఒసగిరి. అత్యంతము సద్భక్తజనులు నిశ్శబ్దముగా కూర్చుండిరి.

పిమ్మట, విజయనగరసామ్రాజ్య స్మారకోత్సవ సంపుటము అధ్యక్షులచే ప్రకటింపబడెను.

కర్ణాటక, భారత నాగరికతలను గాపాడిన శక్తిగ, శ్రీ కన్నప్పగారు విజయనగర సామ్రాజ్యమునకు జోహారు తెల్పు తీర్మానమును ప్రతిపాదించుచూ, కన్నడభాషలో విజయనగర సైన్యమును గూర్చియు జ్ఞప్తించిన హిందూ విశ్వము నుత్తేజమునులవారు వలసిన భారతీయుల చారిత్ర గూర్చియు ఉపన్యసించిరి.

బెంగుళూరు సెంట్రలు కాలేజి ఆంగ్లేయ భాషాచార్యులగు, బి. యమ్. శ్రీకంఠము గారు మైసూరు రాజ్యమందు నేటికిని, విజయనగర సామ్రాజ్యాచారము లే జరుపబడుచున్నవని తెల్పి తీర్మానమును బలపరచిరి పూనా "కేసరి" పత్రిక తరఫున, పహ్లాదగారు తీర్మానమును బలపరచుచు, మహారాష్ట్రములో మాట్లాడిరి. తమిళ్నాడు తరఫున, అన్నామలై విశ్వవిద్యాలయమునకు చెందిన పి. శ్రీనివాసాచార్యులు గారు ఇంగ్లీషులో మాట్లాడుచూ, తమిళదేశ పౌరుల యందు తమిళ సంస్కృతికిని విజయనగరరాజుల పాలనలో సంభవించిన విశేషములను తెల్పిరి. కర్ణాటక కళాశాల, (ధార్వారు)అధ్యాపకులు ప్రొఫెసర్ మార్వాడుగారు కర్ణాటకము తరఫునను, వంగరాష్ట్ర పరముగా ప్రొఫెసర్ ముఖర్జీగారును, ఆంధ్రులపక్షమున గుంటూరు నుండివచ్చిన రంగాచార్యులు ["తెల్లకోట వారు"] గారును విజయనగర వైభవమును కీర్తించుచూ, తీర్మానమును బలపరచిరి. సంగ్రామ తరఫున కన్నెలాల్ మిశ్రాగారు మహారాష్ట్రభాషలోను, తమిళమునను తీర్మానమును బలపరచుచు మాట్లాడిరి.

తీర్మానము జయజయధ్వానములతో వెలగల అంగీకరింపబడెను.

పిమ్మట కన్నప్పగారు మరిరెండు తీర్మానములను తెచ్చిరి. స్మారకోత్సవమును జయప్రదముగా నెరవేర్చుటకై తోడ్పడిన పత్రికలకును, ప్రజలకును కృతజ్ఞతలు తెలుపు తీర్మానమును, విజయనగర సామ్రాజ్యస్మారక చిహ్నములను నెలకొల్పవలయుననియు, మైసూరు రాజ్యము నందు ఇప్పటికిని విజయనగర సామ్రాజ్యాచారములు జరిగించుచున్నందుకు మైసూరు మహారాజాగారికి కృతజ్ఞత తెలుపుచు తీర్మానములు ఆమోదింపబడెను.

పిమ్మట అధ్యక్షులు [కన్నడములో] సభను ఉద్దేశించి ఉపన్యసించిరి. అంతర్జాతీయముల లో విధ్వంసప్రచారము మెక్కువగా సాగుచూ, నానాదేశ పరిస్థితులు మారుచున్న యీ దినములలో, విజయనగర సామ్రాజ్యవైభవము సందేశము హిందూ సంస్కృతులకు ఆశాజ్యోతియని, ఆర్యసంస్కృతి నిర్మాణమునకు తోడ్పడునని పలికిరి. ఈ ఉత్సవము ఆదర్శప్రాయముగా నుండునని, హిందువులు సంస్కృతిని నిలుపుకొనుటకై ఈ స్మారకోత్సవమువలె విజయనగర సంస్కృతి మహిమను పునరుద్ధరింపవలయుననియు పలికిరి.

ప్రథమదిన కార్యక్రమము రాత్రి ౧౧ గంటలకు ముగిసెను.

—ఆంధ్ర

షాద్ నగరము ఆంధ్ర మహాసభ

స్త్రీల వారసత్వపు చర్చ

[౨వ పుట తరువాయి]

పిమ్మట బి. వి. యస్. దేవేంద్ర గుప్త గారు మతరీతిని ప్రతిఘటించుచు, ఈ అసలు తీర్మానమును ఆమోదించవలెనని హిందూ ధర్మశాస్త్రము నంతయు ఒక్కసారిగా మార్చుటకు వలను పడదు, కామరాజేశ్వరరావు గారి వాదమును ఖండించిరి. హిందూధర్మశాస్త్రములో ఇంతవరకును క్రమముగా మార్పులు వచ్చినదిగా జరుగుచువచ్చుననిరి. శారదాశాసనము, విధవావివాహశాసనము ఇవన్నియు చేయబడినప్పుడు హిందూ ధర్మశాస్త్రములలో మార్పు కాలేదా అని అడిగిరి. ఇప్పుడు స్త్రీలు కేవలమాత్రమే అర్ధాంగులు అనిపించుకొనుచున్నప్పుడే గాని స్త్రీలకు పుట్టినింటిలోను, మెట్టినింటిలోనుకూడ గౌరవము లభించవలెనని తక్కినవారు అన్నిటి దాయభాగము మీదనే ఆధారపడియుండుననిరి.

శ్రీయుత చిదిరమఠము వీరభద్రశర్మగారు సవరణను బలపరచుచు, అసలు తీర్మానము స్త్రీలకు సమానహక్కులనే గాక ఎక్కువ హక్కులను కూడ నిచ్చుచున్నదనిరి. ఎట్లన స్త్రీలకు దాయాంశమునుబట్టి పుట్టినింటివల్లను, భర్తవల్లనుకూడ స్త్రీలకు ఆస్తి లభించుచున్నది, పురుషులకు ఒక్కచోటనే కనుక తీర్మానము సరియైనది కాదనిరి. ఈ తీర్మానము నామోదించుటచే హిందూధర్మశాస్త్రములో కొన్ని అధ్యాయములన్నియు సవరించవలెని యుండుటచే ఇదిఅసంపూర్ణమనిరి. మొత్తముమీద తీర్మానము అసమగ్రము, దోషభూయిష్టము, అయుక్తము మనుచు, ఈ తీర్మానమును పూర్తిగా త్రోసివేయవలెననిరి.

(ఈసందర్భమున స్త్రీలలో నుండి శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారు చాలా ఆందోళనతో లేచి, "అయ్యా! మహాశయులారా!" అని సంబోధించి, తీర్మానమును పూర్తిగా వదలవలెనని యు, ఎక్కడలోపమున్నదో అక్కడ సవరించి తీర్మానము నామోదించవలెనని యు ప్రార్థించిరి. (ఈలోపల కొంతమంది స్త్రీలు పెదిమలు కదిపిరి. స్త్రీల ఆందోళనను సంతృప్తిపరచుటకు పోయిరి)

ఎలి. నరసారెడ్డిగారు అసలు తీర్మానము బలపరచిరి. ఒబ్బు వెంకటేశం గుప్త గారు స్త్రీలకు దాయాంశము లేనందుకే వరదక్షిణల నేర్పరచిరనువాదము ఖండించుచు, వరదక్షిణ ఆచారము గర్హించబడుచుండునని రోజులలో ఇంకను వరదక్షిణలుండుగాక యిది సమంజసము కాదనిరి. స్మృతిశాస్త్రము నందలి కొన్ని అధ్యాయములలో సవరించవలెనన్నవారి ఆక్షేపణకు సమాధానమిచ్చుచు వరపాటు వారు, ఇది చట్టము కాదు, ఇది ఒక తీర్మానము మాత్రమే. ఈ తీర్మానము ఆమోదించినతర్వాత చట్టముచేయవలసినప్పుడు అప్పుడు విశదముగ చర్చించవచ్చుననిరి. "అనిరి ముగించుచు వారు స్త్రీలకు మంచిచదువు గావలెను. స్త్రీలకు ఆస్తులయందు భాగములభింపనట్లు చేయవలెననిరి.

క్రేమకుమారు గారును, బాజీకృష్ణారావు గారు అసలుతీర్మానమును బలపరచిరి.

శ్రీయుత కొండపల్లి వెంకటరామారావుగారు ఉపన్యసించుచు ఈ ఏసుమల్లి ఇదివరకే ముఖ్యమైన స్త్రీలమీద లేకపోవునని ఆక్షేపించిరి. స్త్రీలకు దాయములో అంశము నిచ్చినచో చట్టము లేకుండనట్లు కలుగునట్టి వాటిని ఉదాహరణ నిచ్చుచు, ఒక సోదరుడు చనిపోతే అతని భార్యకు, కూతుళ్లకు ఆస్తి సంబంధము కలిగినట్లు, పుట్టినిల్లు తన భర్తయింటి నుంచి వచ్చిన ఆస్తి అంశమునందు తల్లిదండ్రుల నుండి వచ్చిన వారికి కలుగుకొనె, ఒక స్త్రీకి తల్లిదండ్రుల నుండి ఒక భర్తనుండి సంపాదించిన ఆస్తి ఉభయములందును కాని అధికారం కలిగించినతర్వాత అతనితర్వాత ఆ ఆస్తికి అధికారులెవరు.

ఆయనే అసలు తీర్మానము పై ఆక్షేపణ తేవలెను. అసలు తీర్మానమునకు సవరించి, ఆమెకు ఒక భాగము మాత్రము, అనగా తల్లిదండ్రుల తరఫున ఆస్తి మాత్రము గలదు. ఆ భాగము దానంతట అది చెల్లునటుల చేయవలెను. స్త్రీలకు ఆస్తి హక్కులు లభించవలెనని, ఇట్టి హక్కులు లేకుండగా అనుభవించుచున్న వారికి నష్టము కలుగునని చెప్పిరి.

అసలుతీర్మానముపై ఆక్షేపణలు చేసినవారలకందరికిని సమాధానమిచ్చుచు, శ్రీయుత పులిజాల వెంకటరంగారావుగారు చాలగంభీరముగా నుపన్యసించిరి. మొదటవారు స్త్రీలకు దాయభాగము నిచ్చినంతమాత్రమున ధర్మశాస్త్రములన్నియు సవరింపవలసివచ్చునను ఆక్షేపణను ఖండించిరి. ధర్మశాస్త్రములు సవరింపవలసివచ్చునని భయపడి, ఈ తీర్మానము చేయకుండినచో, యీయిరువదవశతాబ్దములో పాటుపడలేక, శక్తిసను ప్రమాదములు సంభవించునని భయపడి పాటుపడనట్లుండువారైరి. ధర్మశాస్త్రములు దేవుడిచ్చినవి కావు. మనుష్యుల వ్రాసినవి. మనువు మొదలగువారు వ్రాసిన గ్రంథములు కొన్నియు పెద్దల నుండి సంప్రదాయముగా వచ్చుచున్న ఆచారములనియు, అవియే శాస్త్రము లగుచున్నవనియు, ఈ ఆచారవ్యవహారములు కాలక్రమమున మారవలసినవనియు, నాటిశాస్త్రములు నేడు పనికిరావనియు, పూర్వశాస్త్రవిధి ప్రకారము ఆచరించువారు నేడు లేరనియు చెప్పిరి. ఈ తీర్మానము స్త్రీలకు సంబంధించినది కాదు, వారిపై ఆధారపడి వారుసంపాదించుకొనిన వారే ఆస్తి పొందవలెను. దాయాంశమును స్త్రీలకిచ్చుటవలన ఆస్తిలో ఇదివరకుండు నాలుగుభాగాలు నాలుగు భాగములగును అను ఆక్షేపణకు సమాధానమిచ్చుచు, కొడుకులవల్లనే, కాని ఇప్పుడు ఏనో భాగాలు అగుచుండుటలేదాయనిప్రశ్నించిరి. వరదక్షిణ, సొమ్ములు పెట్టవలసివచ్చునని, దాయభాగమువల్ల, ఆస్తిలోకూడ బహుముఖమైన సంక్రమించునను ఆక్షేపణకు సమాధానమిచ్చుచు, ఋణవిషయములో వ్యక్తిగతమైన వ్యవహారము లేమియు స్త్రీలకుండదనిరి. ఆంక్షేపణ ప్రకారము, పుట్టినింటియందే అట్టిదానిని చెల్లించవలెను, పుట్టినింటిలో ఆస్తియున్నదో లేదో తమకు తెలియదని చెప్పినమాటకు సమాధానమిచ్చుచు, మొత్తములో స్త్రీలకు దాయభాగము ఉన్నదనిరి.

ఓట్లు

పిమ్మట అధ్యక్షులవారు అసలు తీర్మానము సవరణ పాసుకాదని, అందువలన వారి సంఖ్య కనుగొనవలెనని చెప్పిరి. "పాయింట్ ఆఫ్ ఆర్డర్" అనుచు మొదట సవరణ ఓటుకు పెట్టవలసి వచ్చునని ఈవిషయము నిర్ణయించుటకు సభలో గలభ యేర్పడెను. తుదకు అధ్యక్షులవారు మొదట సవరణ పెట్టుటకు నిర్ణయించిరి. సవరణ కనుకూలముగా ౧౦ ఓట్లును, ప్రతికూలముగా ౧౨౦ ఓట్లును వచ్చినవి. స్త్రీలు ప్రతికూలముగా ఓటుచేయుచుండిరి. అంతట అమోదింపబడిన సవరణతోటి తీర్మానమును ప్రతిపాదింపబడెను. దానికి ౩౦ మంది అనుకూలముగను ఓటుచేసిరి. స్త్రీలు తాటస్థ్యము వహించిరి. ఈట్లు గలిగినది సమయములో సంతయు కలగలిగించిరి.

ఓట్లనిర్ణయముతో సవరింపబడినవిధముగ తీర్మానము నామోదింపబడినపిమ్మట స్త్రీలు, విద్యార్థులుతుండవల సనివారించి, లేచిపోయిరి. అభివృద్ధినిరోధకులు ఏపు పేరుకలుగుటకై అనునది సంఖ్యాధిక్యమున పడుటకు కారణమని దళితకొత్తవారు ఈ తీర్మానము పోవుటకు కారణమని చెప్పుచున్నారు. ఈకారణములు వెనుకనున్న అధ్యక్షులవారు ప్రత్యేకముగ సభనుండి లేచిపోవుచున్న వారిని యొద్దనిలిపినట్లు, కొన్ని ఫలించలేదు.

(సశేషము)

[౬ వ పేజీ తరువాయి]

టచే చాలాబాధగా అందులో మిక్కిలిగా వేసవికాలమందు చిన్నపిల్లలు సహింపరానటువంటి వేడికలుగుచుండుట దానిచే ఆరోగ్యభంగము నకు దారియగుచున్నది

ఇక్కడి అసిస్టాంటు సర్జనులగు డాక్టర్ టి భీమసింగుగారిని ఉస్మానియా వైద్యశాలకు మార్చినటుల తెలియుచున్నది ఈవార్త ఇక్కడి ప్రజలకు చాలా విచారకరముగానున్నది. వీరు కొన్నికొన్ని విషయములలో మిక్కిలి అనుభవముకలిగియున్నవారగుటచే చాలాలాభము కలిగియుండెను వీరు ప్లేగు మరియు గత్తరసమయములలో చేసినకృషి అపారము వీరిప్పుడు ప్రంథలము పొందకయే చికిత్స చేయుచుండువారు ప్రస్తుతము చందాధనముచే వైద్యశాలభవనము నిర్మింపబడునని తెలియుచున్నది

వరంగల్లు ఆటపోటీలు

వరంగల్లు బహమన్ ౨౨ —

వరంగల్లు స్పోర్ట్సుయొక్క కేంద్రస్థానము కరీంనగరము నందుంచబడినది బహమన్ ౨౭ వ తేదినుండి టోర్నమెంటు ప్రారంభింపబడును వరంగల్లు సూబాయొక్క ముఖ్యము పాఠశాలల ఆటవారు కరీంనగరమునకు వెళ్ళియున్నారు మహబూబాబాదు నుండికూడా వెళ్ళినవర్గము కరీంనగరము చేరుటతోనే వీరిలో ఒకరు మోటారుచే దీకొని మరణించిరి

విచిత్రము!

(విలేఖరి)

౧౯ బహమన్ ౧౩౪౬ ఫ మంగళవారము నాడు రాత్రి ఇబ్రాహీంబాగులో చేసిన పిల్లాయపల్లిలో వీరరెడ్డిగారి చెల్లెలగు రెడ్డి లక్ష్మీదేవిగారు స్వర్గస్థురాలైరి బుధవారం నాడు దహనము జరిగెను మరునాడు అనగా గురువారము నాడు ఉదయము అచోటికిపోయి చూడగా బూదిలో ఒంటిపూలును వీరూత్రిము నాడేకవి కాపముతోనుండెను ఇట్లే చేతిగాజులును కాలిపోలేదు, పగలలేదు, కరగలేదు ఇదేమిభగవచ్చిత్రిమో!

ఈలక్ష్మీదేవిగారు హైదరాబాదునగరమున మహారాజుగంజిలో శాంతిసమాజ స్థాపకులగు ఆర్ వి శంకరరెడ్డిగారి ధర్మపత్ని దేవిగారు మూడుమాసములనుండి కాయిలాపడియుండిరి అవసాన దశారకుకూడ గాయత్రి మంత్రము జపించుచుండిరి తుదివరకుకూడ తప్పవాతప్పలేదు అంతకాలములో నేనువెళ్ళి పోవుచున్నాను అనుమాటలు దేవిగారి నోటి నుండి వెలువడెను దేవిగారియాత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక!

మేజరు హంతకునికి మరణశిక్ష

హైద్రాబాదు, బహమన్ ౨౦

మూడుమాసముల క్రితము మేజరు ఆగా అలీహసన్ను అబ్దుల్ కరీంఅను సైనికుడు గోలితో చంపుటయు నేరస్థుని అరెస్టుచేసి సైనిక న్యాయస్థానములో విచారణచేయుటయు,తదనంతరం కోర్టుమార్షల్లో విమర్శనజరుగుటయు గారు మరణశిక్షవిధించి నిజాం ప్రభువుగారి సముఖమునకు పంపబడుటయు యిదివరలో ప్రచురించియుంటిమి

ప్రభువుగారు కోర్టుమార్షల్ వారి తీర్పునకు ఏకీభవించుటచే ఈరోజు గోలకొండఖిల్లాలో అందరు రెజిమెంట్లు సైనికదళములతో సమావేశమైరి తరువాత అబ్దుల్ కరీంఖాన్ను తీసికొనివచ్చి ఒకస్తంభమునకు కట్టివెదిరి ఆతని ముఖము కప్పబడియుండెను ఆసమయమున నవాబు ఖాదర్ యార్ జంగు బహద్దరు మరియు కర్నల్ మెకార్త్నికూడా నుండిరి ప్రభువుగారి ఆజ్ఞ ఉదయం 8 గంటల గడియలకు ప్రకటింపబడెను వెంటనే గోలితో నేరస్థుడు చంపబడెను

ఆయుర్వేదమునుగూర్చి కాశీనాథరావు వైద్య గారి అభిప్రాయము

హైదరాబాదు ఆయుర్వేదవైద్య సంఘము చేసిన ధన్వంతరి ఉత్సవములో అధ్యక్షోపన్యాసము

శ్రీఅధ్యక్షుల ఉపన్యాసమునందలి ముఖ్యవిషయమును ఈక్రింద పొందుపరచుచున్నాము —

ఆయుర్వేద మెంతప్రాచీనమో యూహించినచో దాని గౌరవాధిక్యతలు తెలియును—ఇట్టిమహత్తరమగు ఆయుర్వేదముయొక్క ప్రచారము మనరాష్ట్రమున జరుగవలసినంత జరుగుటలేదు—బ్రిటిషిండియాలో ప్రజాసంస్థలు (ఆయుర్వేద సంఘము) అనేకములు ప్రతిచోటను ఆయుర్వేదముయొక్క పవిత్రతను ప్రజలకువ్యక్తపరచి తత్ప్రచారమునకై అనేకవిధముల ప్రయత్నించుచున్నారు—వారిప్రచారఫలితముగ మదరాసు మొదలగు అనేకచోట్ల ప్రభుత్వమువారు ఆయుర్వేదవిద్యాలయములను స్థాపించినారు—అంతకుపూర్వమే స్థానికసంస్థలు ప్రతిచోటను ఆయుర్వేదౌషధాలయముల నెలకొల్పినవి—ఇట్టితరదేశములలో నెక్కడజూచినను ఆయుర్వేదప్రచారము విరివిగజరుగుచుండగా మననిజాం రాష్ట్రమున విద్యాజ్ఞానసంపన్నులగు ఆయుర్వేదవైద్యులెలేకపోవుట మనదురదృష్టము—పట్టణమురాష్ట్రము లందున్న వైద్యులెవరు ఇట్టిసంఘములయందుచేరి ఐకమత్యముతో ఆయుర్వేద ప్రచారము చేయుచుండుట మంచిదికాదని నాయభిప్రాయము కనుక వైద్యులెల్లరు ఏకసంఘముగాను నిరాష్ట్రమున ఆయుర్వేదమును బాగుగా ప్రచారము చేయవలెనని హెచ్చరించిరి—తరువాత ఆయుర్వేదములో గొప్పశక్తిగల ఔషధములుగలవని యు ఎట్టిదీర్ఘవ్యాధియైనను సంపూర్ణముగ నయము గావలెనన్నచో ఆయుర్వేదచికిత్సయే యుక్తమనిరి—కాని ఆయుర్వేద వైద్యులెల్లరును శాస్త్రజ్ఞానమును సంపాదించిననేగాని అభివృద్ధికిరాదని చెప్పిరి కనుక ఎల్లప్పుడును శాస్త్రమును బాగుగ కళాశాలయందభ్యసించియే వైద్యవృత్తికి దిగవలెనుగాని శాస్త్రము తెలియక వైద్యవృత్తి ప్రారంభించి వ్యాధులను బాగుచేయుటకుబదులు హెచ్చుచేయువారు వైద్యనామమునకుకూడ నర్హులుకారు కనుక ప్రతివైద్యుడును ఆయుర్వేదవైద్యము శాస్త్రమును తప్పక నభ్యసించితీరవలెను అంగ్లేయవైద్యులకువలెనే వారి డిప్లొమాలనుచూడగనే కొన్నిసంవత్సరములే కళాశాలయందో శాస్త్రము నభ్యసించినవారనిగదాయని స్పష్టముగ తెలియునట్లుగ ఆయుర్వేదశిక్షణమార్గము చెందవలెను—అట్టిమార్పులుగలిగిననాడే ఆయుర్వేదవైద్యులు అభివృద్ధికివత్తురు ఇట్టిమార్పులు బ్రిటిషిండియాలో జరిగి ఆయుర్వేదమభివృద్ధికవచ్చుచున్నట్లు బ్రిటిషు భారత ప్రభుత్వమువారిచే గావింపబడినవి—ఇంకను గావింపబడనున్నవి—అట్లే మనరాష్ట్రమునకూడ ఇట్టి ఆయుర్వేద సంఘములయొక్క ప్రచారఫలితముగా ప్రభుత్వమువారు ఆయుర్వేదమును అభివృద్ధిచేయుటకు మనమెల్లరును కోరవలెను—"



కాస్టోఫీన్: క్యాస్టర్ఆయిల్ చాకొలేట్సు

ఆముదము త్రాగునప్పుడు పిల్లలకు ఎంతదుఃఖము కలుగును! ఇకముందు పిల్లలకు ఆముదము రొయ్యవలసిన పనిలేదు. ఏలయనగా శాస్త్రజ్ఞులు ఆముదమునకు బదులుగా "క్యాస్టోఫీన్ క్యాస్టర్ ఆయిల్ చాకొలేట్సు" అను పేరుగల ఒకశ్రేష్ఠమైనపదార్థము సిద్ధము చేసియున్నారు.

నమ్మకమైన వీటిని పుచ్చుకొనుట మిఠాయివలె తియ్యగానుండును, సౌమ్యముగానుండియు సంపూర్ణమగు గుణమును ఇచ్చునని డాక్టరులు సర్వులు వీనిని పొగడియున్నారు: ఇవి చిన్నపిల్లలకు ఎట్లో పెద్దవారికిగూడ అట్లే లాభప్రదములు ఎప్పుడును ఒకసీసా దగ్గర ఉంచుకొనవలెను.

CASTOPHENE
CASTOR OIL CHOCOLATES

సిల్కు పేలస్

క్రిస్మస్, రంజాన్, పండుగులలో

తగ్గింపుధరలు!!!

మంచితరుణము! మంచితరుణము!

అన్నిరకముల తొందరపడుడు. అనేకరంగుల

సిల్కులు

ఇప్పుడే పరసమగు ధరలలో దొరకును.

దిగుమతి అయినవి

ఒకసారి వచ్చి చూచినచో మీకే తెలియగలదు సిల్కుచీరలు బ్లౌజులు, లేసులు మొదలగు అనేక రకముల సిల్కులు మాదగ్గర చౌకధరలలో ఇప్పుడు దొరకును.

భూల్ చందు అండ్ కో,
ఆబిదురోడ్డు, హైదరాబాదు-దక్కన్



టేబిల్, కాన్సోల్ మరియు బ్యాటరీనమూనాల

రేడియోలను ప్రత్యేక తగ్గింపు ధరలలో

కొనుటకు ఇదియే

అపూర్వ తరుణము

పాపులర్ రేడియో కంపెనీ

ఆబిదు రోడ్డు S. I. & Co. హైదరాబాద్-దక్కన్

భారత్ యిన్షూరెన్సుకంపెనీ లిమిటెడ్ (లాహోర్)

స్థాపితము 1896.

అనుభవమును పలుకుబడియుగల స్త్రీపురుషులు ఛీఫ్ యిన్స్పెక్టరులుగాను, ఇన్స్పెక్టర్లుగాను, అసిస్టెంటు యిన్స్పెక్టర్లుగాను (జీతము లు, మరియు కమీషనుపద్ధతిమీద) కావలయును. దరఖాస్తులు వెంటనే పంపవలయును. నిజాం రాష్ట్రమునకు ఉదారమైన కమీషన్ పద్ధతిమీద-మాత్రమే ఏజంట్లుకావలయును.

వివరములకు:—

దిబ్రాంచిసెక్రటరీ
భారత్ బిల్డింగ్సు
మౌంటురోడ్డు, మద్రాసు.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

అమెరికన్, గుడీఫర్, అమృతసర్, ఫర్టోపీలు వగైరా తయారుగా దొరకును.

చిన్నబిడ్డలకు నెలరోజుల మొదలు నాల్గుసంలు వరకు అమెరికన్ శిల్కు, ఫ్రాకులు అనేక రంగులు చిక్కును.

స్త్రీల జంపర్లు సిల్కువి దొరకగలవు

రిజిష్టరు నెం ౩౭౭ యిందర్మల్ బిల్డింగు

షాహెరాహ ఉస్మాని, కోఠీబస్సుస్టాండు హైదరాబాదు.

నోటు — ఆర్డర్లపైన ౨౪ గంటలలో తయారుచేసి యివ్వగలము.

డోంగ్రే

బాలామృతము

అనగా నేమి?

(1) అది పసిపిల్లలకు గొప్పబలవర్ధకౌషధము.
(2) అతిబిడ్డలయెముకలు పెరుగుటకు పలయు పదార్థములను యిచ్చును.
(3) అదిచాల బలహీనముగా మెండిపోయిన బిడ్డలకు బలవంతులుగా చేయును.
(4) బిడ్డలకు పండ్లువచ్చుటయందు తోడ్పడును.

కె.టి.డోంగ్రే అండ్ కో గిర్గాం-బొంబాయి.

5000 బహుమతులు

ప్రవేశ రుసుము 1-0-0 ఒక ప్రవేశమునకు	తక్కువలో తక్కువవచ్చు 200/- గ్యారంటీగా ప్రతి సరియైన జవాబుకు యివ్వబడును.

సీలు సాల్వ్యామర్ వెస్టర్న్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉన్నది

ఆఖరు దినము 16-1-37 ఫలితము 21-1-37.

	15	

౦ నుండి 24 వరకు అంకెలతో యీ చదరములో ఎటుకూడినను 45 వచ్చునట్లు చేయుడు

ఎన్ని ప్రవేశములయినను తెల్లకాగితముల మీద నిర్ణయరుసుముతో పంపవలెను. రుసుము మనీయార్డరుగాని, పోస్టలుఆర్డరుగాని పంపవచ్చును. బహుమతులు గ్యారంటీగా యివ్వబడును. ఎట్టిపరిస్థితులలోను తగ్గింపబడవు. మానేజరుగారి తీర్మానము ఆఖరు. అందరు దానికి బాధ్యులు.

N B రూ 1000 ప్రత్యేకముగా జనవరి 7వ తారీఖులోగా జవాబులు పంపినవారికి యివ్వబడును. పైకము, జవాబులు ది.కే.యస్.యార్ కమర్షియల్ కాంపిటీషన్ డిపార్టుమెంటు, బొంబాయి యిక్కడకు పంపవలయును

మరట్వాడా వార్తలు

గంగాపూరు వార్తలు

గంగాపూరు, బహమన్ ౧౫.

ఈతాలూకాలో కలవు సంభవించుటచే దీనిలో కాశీవృత్తి గలవారు బ్రిటిషు ప్రాంత ములకును, జాల్నా మొదలగు ప్రదేశములకు వెళ్లినారు పెన్నులివరకుచే రైతుల ఆరోగ్య మ్యాకము లేకుండ పోయినది.

ఇక్కడ రెండు మసీదులు గలవు. అందులో జొహరదానికి భూమిరూపకమైన ఆస్తి జొహరులు యేరాక ప్రభుత్వమునుండియున్నకొరకై ద ౧౫ లు మోడా యిచ్చుచుండును

జేరములు ఎక్కువగా జరుగుచుండును ఈ పెరములను గంగాపూరు మరియు శిలేగావు పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగార్లు తరుచుగా స్వాధీనపరచుకొనుచుందురు.

మొన్న వర్షించుటచే ౪-౫ పంకీరం కంటె మించి జొన్నలు, గోధుమలు సాహుకార్ల పాత రలనుండి పైకితీసి అమ్మటను మొదలు పెట్టిరి కొని దాచపెట్టి మక్కీపోవుటచే ఎవరును తీసికొనుచుండుట లేదు. ఈసమాచారము తెలిసి అరోగ్యభంగమని అమ్మటకు ప్రభుత్వమునుండి నిషేధింపబడినది

సంజీవరావుపేట విశేషములు

[స్వకీయ విలేఖరి]

ఈఊరు పాయగా నారాయణఖేడ తాలూకా స్థావరమునకు సమీపమున కొన్నిమైళ్ల దూర మునయున్నది. ఇయ్యది శ్రీయుత సంజీవరావు దేశముఖుగారి ముఖ్యగ్రామములలోనిది, మరియు వీరినివాసస్థానము ఇటనొక అనంతస్వామివారి దేవాలయముగలదు పూజమున్నగు శ్రీమలన్ని యును సకాలమునకు సక్రమముగా జరుగుచున్నవి. శ్రీయుత దేశముఖుగారు ప్రతిరోజు శ్రీస్వామివారిని దర్శించుచుందురు. శ్రీవారిఉత్సవము ప్రతికార్తీక శుక్లపక్షమునుండి పౌర్ణిమవరకు జరుగుచుండును ఉత్సవకాలమున దర్శనము గావించుటకు ఇటనుదూర దూరమునుండి బహుసంఖ్యగలదు ఈయూరిలో ముఖ్యమైనరోడ్డుమాత్రము అతిపరిశుభ్రమై పారిశుధ్యముచే మాపరులకు ఆత్యానందదాయకమైయున్నది తక్కినయూరంతయు పందు గొందులచే దుపారిశుధ్యముగనున్నది

ఇట ఇంతేగాని టప్పాఖాన [పోష్టాఫీసు] గలదు మరియు ప్రాథమిక పాఠశాలలు రెండుగలవు ఒకటి తెనుగునకు మరొకటి ఉర్దూనకు యున్నవి సొంతముగానే ఉపాధ్యాయులచే పని జరుగుచున్నది వీటికి సైసంస్థానపక్షమున సొంతమాత్రము ధనసహాయము లేదు విద్యార్థి తల్లిదండ్రులే ఉపాధ్యాయులకు ప్రతిమాసమునకు యథాశక్తి జీతమును చొసగుచుందురు.

నగరమునుండి నిజాంసాగరునకు వెడలు రోడ్డునకంటియే పాయగా నారాయణఖేడు పోవుటకు పన్నెండుమైళ్లపొడవున లోకల్ ఫండురోడ్డు వేయబడియున్నది. ఇదియును ఒక్క ట్రంకులో పెద్దమైనదికాదు ఈరోడ్డునకు రెండుమైళ్లలో ప్రవహించుచున్న కొంతదూరమున ఈయూరునుండి ప్రతిసంవత్సరము తబ్బోతునకంటివ్రాసి సంస్థానపక్షమున ఇక్కగాముమునకేను సొంతశాలలో కట్టించి కొంతగోడమునమిర్మింపించిరి వీరి వలన రాకపోకలకెంతయో మిక్కిలి సులభతరమైయున్నది. మొత్తముపై నీయూరు నివసించు ప్రజలు యారోగ్యము మన్నగునన్ని విషయములయందు సౌఖ్యముగ నేయున్నది. కొలదిరోజులలోనే ఇచ్చోట్లనే [illegible] ప్రజలు గన్పట్టుచున్నది.

జాగీరు ఉద్యోగులకు జీతము దొరికినది

గుల్బర్గా బహమన్ ౧౫.

కల్యాణి ఎక్కటంజాగీరుదారు యగు బునవా బవాల్ షానవాజ్ గారు తమ జాగీరులో చెల్లు లేకుండుట చాలా సెలవులనుండి ఉద్యోగులకు జీతములియ్యలేదు ఉద్యోగులు చాలా బాధపడుచుండిరి జాగీరుదారుగారు తమ ఎస్టేటు జాలుక్రొత్తగాతో వహా హైద్రాబాదునకు పేరిప్రభుత్వమునుండి అప్పు సంపాదించుటకై చాలాకాలమునుండి తీవ్రప్రయత్నములు చేయుచుండిరి కాని ఫలితము దక్కకుండెను ఇటీవలనే ప్రభుత్వఖజానానుండి మున్పటిమేలరూపాయిలు అప్పుదొరికినదనియు, రజూకీనవ తేదీన యుక్తముగ ఉద్యోగస్థులకు జీతములివ్వ బడినవనియు తెలియుచున్నది

ఇంటిదొంగ

బీదరు, బహమన్ ౧౬. —

హోసూరు గ్రామమునకు నారాయణఖేడులను గ్రామకచేరీలు ఖజానాలో దొంగతనము పైగా సాతించబడినవనియు, పరిశోధన జరుగుచున్నదనియు తెలియుచున్నది ఈఅపహరణ అదాలతు నేగా మొక్క ఉద్యోగివలననే జరిగిన దని అపాదమాత్రము కలదు.

ప్రతిచోటను బస్సులకార్యక్రమ ముండవలెను

యునానివైద్యశాలకు రోజాజ పైన

బీదరు, బహమన్ ౧౭ —

సర్వీసుబస్సులు వచ్చుటకుముందు ఉన్న ప్రాగ్గీమోటారు నౌకరులు మోటారుబయలు గడు లకుముందు మోటారువెళ్లు గ్రామము ప్రయాణీకులకు తెలియుటకుగాను పెద్దగా పలుకుచుండుటచే ప్రయాణీకులు తెలిసికొని ప్రయాణము నుచుండెడివారు కాని సర్వీసుబస్సులు వచ్చినతర్వాత అపద్ధతులులేకుండుట మోటారు ఎక్కడికి వెళ్లునది, ఎప్పుడు వెళ్లునది ప్రయాణీకులకు తెలియుటలేదు ఇందుచే ప్రతిచోట ఆయా గ్రామభాషలలో కార్యక్రమము నియమించుట అవసరమైయున్నది.

ఇచ్చటి యునానిదవాఖానాలో మందులు నియమిత కాలమునకుముందే అయిపోయి యుండుటచే పాకీంగారు దీనవాండ్లనకు సంపన్నులకు ప్రతినెలనుండి ప్రతిరోజు ఒకసైస తీసుకొనుచున్నట్లు తెలియుచున్నది కొని ప్రభుత్వోద్యోగులనుండి పైకతీసికొనకపోవుటం దుశచ్చుచున్నారు.

రైల్వేబస్సు అధికారులకు మనవి

గుల్బర్గా, బహమన్ ౨౨ —

ఇక్కడి ఒక పాఠశాలపక్షమున ఈగ్రామమునగల రైల్వేబస్సు కార్యాలయములో ఈదిగువవిధమున కోరబడినది చేయబడినది—

“పాఠశాలబాలుర సెలవుకాలములో స్వంతగృహములకు పోవుచుప్పుడును, లేక ఏదైన తోర్నమెంటులో పాల్గొనబోవునప్పుడును సగముకిరాయి తీసికొనుట రైల్వేవారి విధానమై యున్నది ప్రాంతబస్సులున్నప్పుడు సహితము ఈసాంప్రదాయము మోటారుసర్వీసు మొదలగువారు అట్టికర్తవ్యప్రత్యేకము అనుసరించియున్నారు. కాని సర్వీసుబస్సులు దానిఅంగీకరించుటలేదు ఈబస్సులు రైలువకు అనుబంధములుగా నున్నప్పుడు ప్రాంతబస్సులకంటెనికూడా అట్టిసౌకర్యములను చేసియుండినప్పుడు సర్వీసుబస్సులవారుకూడా అట్లుచేయుట నిజాంరాష్ట్ర విద్యార్థులకోరికయై యున్నది”

దీనికిజవాబుగానైన ప్రత్యుత్తరమే లభించిన యుటను, ఈకార్యాలయమునుండి పైకార్యాలయమునకుకూడా వ్రాసియున్నటులను తెలియుచున్నది.

రాయచూరుకు భారతప్రభుత్వ వ్యవసాయ ప్రవీణుని రాక

రాయచూరు, బహమన్ ౨౨ —

తాలూకాధికారికి వేషాకారుకు వివాదము

ఈజిల్లాలోచేరిన లింగసుగూరు తాలూకాధికారికిని, వేషాకారునకు ఏదోఒకవిషయమై వివాదమేర్పడి, కొట్లాటవరకు సంభవించి యుండెను ఈఅభియోగ విచారణానంతరము ప్రభుత్వమునుండి తహశీల్దారుమార్పుబడయు వేషాకారుకు క్రిందిపదవికి మార్పుబడయు జరిగినది

ధనాపహరణము

ఆక్కడితాలూకులోజరిగిన ధనాపహరణాభియోగములో మహబూబునమియు తాగేదారు తపోలీసుపక్షమున అరెస్టుచేసి, రిమాండు మంచినారు రాయచూరు ప్రధానన్యాయ స్థానమున విచారణజరుగుచున్నది

పోలీసుఅధికారిదారా

జిల్లాపోలీసు ఉపాధ్యక్షుడగు నార్సింగ్ దీక్షితుగారు ౨ బహమన్ ౧౯వతేదీ యిక్కడికి దయచేసి యిక్కడిరక్షకశాఖ కార్యాలయములు పరిశీలించి యితరతాలూకాల పరిశీలనకై వెళ్లియుండిరి.

వ్యవసాయనిపుణుడు

భారతదేశ వ్యవసాయనిపుణుడగు మిష్టరు బార్నసల్ గారు యిక్కడికి దయచేసి వ్యవసాయకార్యాలయముల పరిశీలించి మహాబూబునగరుకు వెళ్లినారు వీరు హైద్రాబాదునకుకూడ వెళ్లెదరని తెలియుచున్నది వీరి రాకమునకు ప్రజలు గొప్పఏర్పాట్లుచేసి సత్కరించి బార్నసల్ గారు వ్యవసాయాభివృద్ధికరము గు విషయముల బోధించిరి

హరిజనోద్ధరణ సమస్యపై సనాతన ప్రతిఘటన

"అవమానకరము" అను కేకలు

(రెండవరోజు సాయంత్రం సమావేశము గతసంచిక తరువాయి)

ఇంతేగాక ఇప్పటికి దేశంలో ప్రతిగృహంలో పెద్దలు స్త్రీపురుషులు సాధారణంగా కలిగే వ్యాధులకు తాత్కాలికచికిత్స చేస్తుంటారు. ఈవిధంగా ఆయుర్వేద చికిత్సాపద్ధతి ప్రతిగృహంలో నవీకరించి పారంపర్యంగా పూర్వకాలం నుండి వాడుకగా వస్తూవున్నది

తరువాత ఆయుర్వేదం బ్రహ్మదేవతలకాలంనుండి ప్రచారంలో వున్నదన్నట్లును పూర్వం దేవతలకొట్టి సమయంలోనైనా అశ్వినీదేవతలు ఆయుర్వేద చికిత్సాపద్ధతి ప్రకారం చికిత్సించేవారనిన్ని పురాణగ్రంథాలలో చూస్తూ వున్నాము. ఈవిధంగా ఆయుర్వేదనవీకరణ జనిన్ని స్వష్టిలో పాటే ఆయుర్వేదం ప్రపంచకంలో వ్యాపించిందనటంలో ఎట్టిసందేహం లేదు

తరువాత ఇట్టి మహాశాస్త్రంలోనుండి ఇతర వైద్యశాస్త్రాలు నవీనపరిశోధకులవల్ల గ్రహించబడినట్లు అనేక ఆధారాలున్నవి "శస్త్రచికిత్స" "సూచీచికిత్స" (ఇంజెక్షన్) మొదలైన నవీన చికిత్సాపద్ధతులన్నికూడ ఆయుర్వేద గ్రంథములలో స్పష్టంగా ఉల్లేఖించబడివున్నవి కనుక ఇతరవైద్యశాస్త్రాలన్నిటికీ ఆయుర్వేదశాస్త్రమే ఆధారమనటంలో సందేహం లేదు

కనుక ఆయుర్వేద శాస్త్రపద్ధతిని మనరాష్ట్రంలో బాగుగా ప్రచారం చేయుటమనధర్మం కర్తవ్యంకూడ ఒక్క మనరాష్ట్రంలోతప్ప ఇతరరాష్ట్రాలల్లో ఆయుర్వేదప్రచారం చాలా అధికంగా ప్రభుత్వసహాయంతో పాటు జరుగుతున్నది దీనికుదాహరణంగా మైసూరుప్రభుత్వం వారి వైద్యనివేదికనుచూస్తే స్పష్టంగా ఆరాష్ట్రంలో ఆయుర్వేదం ఎంతప్రచారంలోనున్నది, ఆప్రభుత్వంవారు ఆయుర్వేదాభివృద్ధికి ఎంతోసహాయమిచ్చుచున్నది స్పష్టంగా తెలుస్తుంది ఇంతేగాక మదరాసులో ప్రభుత్వమువారు ఆయుర్వేదకళాశాలల నేర్పరచి ప్రతిసంవత్సరం అనేక ఆయుర్వేద వైద్యులను తయారుచేస్తున్నారు "సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్" అనుపేరుతో ఆయుర్వేదఫార్మసీలను పరిశీలించుట వైద్యుల యనుభవమునుబట్టి వారిని రిజస్టరీచేయుట ఔషధాదుల పరిశోధన మొదలైనపనులు అనేకం జరుపుతూ మదరాసురాష్ట్రంలో గొప్పఆయుర్వేదప్రచారం జరుపగలిగిన పట్టుదలగా పనిచేస్తూ ఆయుర్వేదాభివృద్ధికై సర్వవిధముల ప్రయత్నిస్తున్నారు ఇట్లే మధ్యరాష్ట్రంలోను సంయుక్తరాష్ట్రంలోను ఆయాప్రభుత్వములవారు ఆయుర్వేదాభివృద్ధి కొరకు అన్నివిధముల సహాయంచేస్తూ అక్కడక్కడ గండి ఆయుర్వేద వైద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు కొబట్టి మన నిజాంరాష్ట్రంలోకూడా ఇతరవైద్యశాస్త్రములవలె మన ఆయుర్వేదమునకుకూడ ప్రభుత్వమువారన్నివిధముల సహాయము చేయవలసినదని ప్రార్థిస్తూ తీర్మానాన్ని బలపరుస్తూ ఇంతటితో విరమించుచున్నాను"

తీర్మానము సభవారిచే ఆమోదింపబడెను

హరిజనోద్ధరణము

అంతట హరిజనోద్ధరణమును గురించిన ఈ క్రింది తీర్మానమును శ్రీయుత చిదిరెమఠం వీరభద్రశర్మగారు ప్రతిపాదించిరి

తీర్మానము

"[అ] ఎన్నియో శతాబ్దములనుండినిరాదరణమునకు పాత్రులై యున్న హరిజనులకు తక్కిన హిందువులందరితో పాటు దేవాలయప్రవేశమునకు అనుమతులు ఇచ్చి తమజన్మదినోత్సవసందర్భమున, [illegible] [illegible] [illegible] మహాసభవారు మనఃపూర్వకముగా సభినందించుచున్నారు

[ఆ] మన నిజాంప్రభుత్వమువారుకూడ తమచేయేర్పరుపబడిన మంచినీటిబావులు వగైరాలు మొదలగువాటిని ఉపయోగించుటకు యితరులతో సమానమగు హక్కులను హరిజనులకు యీయవలయునని యీమహాసభవారు అభిప్రాయపడుచున్నారు

[ఇ] దేశములోని హరిజనుల విద్యాభివృద్ధులను పెంపొందించి దారిద్ర్యముల నివారణచేయుటను వారియెడ పాటింపబడు అస్పృశ్యతను తొలగించుట అత్యవసరమని యీ మహాసభవారు దేశీయులను ప్రబోధించుచున్నారు

[ఈ] పాఠశాలలందు హరిజనవిద్యార్థులకును విద్యార్థినులకును యీక్రిందిసౌకర్యములను చేయవలయునని యీ మహాసభవారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు

౧ పాఠశాలల జీతమును పరీక్షలఫీజును మాఫుచేయుట

౨ ప్రత్యేక విద్యార్థివేతనముల నేర్పాటుచేయుట

3 ఇతరవిధములగు అనుకూలముల సందర్భానుసారముగ కల్పించుట

ఈతీర్మానముపై శ్రీయుత వీరభద్రశర్మగారు దీర్ఘకాలము ఉపన్యసించుచు హరిజనులకు దేవాలయప్రవేశము నిప్పించదగునా కూడదా అనుప్రశ్నను ఎటుగాని తేల్చక గోడమీదిపిల్లివాటముగ తప్పించుకొనుచు ఉపన్యసించిరి వారు "ఈతీర్మానమును [illegible] మహాసభవారికి ఏదో ఉద్దేశ్యము ఉండవలెను" అని ప్రారంభించుసరికే శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారి ముఖమున ఆందోళనచిహ్నములగు ముడుతలు ఉదయించెను అది మొదలుకొని వీరభద్రశర్మగారు ఒకక్షణము సనాతనమార్గము వైపును ఇంకొకక్షణము సంస్కారపక్షము వైపును ఊగుచు ఊగుచు ఉపన్యాసపథములో ప్రయాణము చేయుచుండ రథము సనాతనపక్షమువైపు ఊగినప్పుడెల్ల శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారిముఖమందు ఆందోళనచిహ్నములు కనిపించుచునేయుండెను సంస్కారపక్షమును సమర్థించినప్పుడెల్లను ఘనువికాసమును పొంది అక్కడక్కడ రావుగారు కరతాళములుకూడ చేసిరి

[చిదిరెమఠం వీరభద్రశర్మగారు]

వీరభద్రశర్మగారు ఉపన్యసించుచు ఈవిషయము అనేకభేదములకు తావిచ్చునదిఅనియు సనాతనధర్మమునకు అస్పృశ్యతవిరుద్ధము కాదని కొందరువాదించుచుండ గ్రామములలో హరిజనులకు ఏలాటిసౌకర్యములుగాని చేయరాదని పరికొందరనుచున్నారనియు కాని యిపుడు సిద్ధాంతమేదిగా శాస్త్రచర్చచేయుటకు వలనులేదనియు అశాస్త్రచర్చలగా శాస్త్రచర్చ చేయదగినదేదనియు చెప్పి

హరిజనులకు దేవాలయములలోనికి రానిచ్చువిషయమును గూర్చి భిన్నాభిప్రాయములు గలవనియు, కాని [illegible] మనము హరిజనులను దేవాలయములలోనికి రానీయవలెనని చెప్పుటలేదనియు దేవాలయములలోనికి [illegible] [illegible] ప్రతిపాదించిన తీర్మానమునకు [illegible] అర్థమనియు చెప్పిరి.

శాస్త్రచర్చఎట్లున్నను, మనసనాతనులలోకూడకొందరు శాస్త్రము చేగూడ సమర్థించబడని కొన్నిఅత్యాచారములను చేయుచున్నారనిరి అట్టి అర్థరహితములను ప్రాణిబాధాకరములును సనాతనాచారములను పాటించరాదనిరి మనఅంగములలో నేదేని కుళ్ళిపోయినచో వాటినిఛేదించువిధమున అట్టిఅత్యాచారములను వర్జించవలెననిరి.

హరిజనులకు విద్యాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి ఆరోగ్యాభివృద్ధికూడ నిరాకరించవలెననునది మ అత్యాచారమనిరి దేవాలయ ప్రవేశవిషయమున శాస్త్రచర్చదృష్టితో భేదాభిప్రాయము లున్నను, హరిజనులకు మానవమాత్రులకు అవసరములగు విద్యాదిసౌకర్యములను నిరాకరించదగదని ముగించిరి

ఈఉపన్యాసము ప్రారంభించబడుటకుముందే సభాస్థలినుండి రాఘవేంద్రాచారిగారు, (సనాతనపక్షము) తీర్మానమువిషయమై తమకొన్ని పలుగలదని చెప్పియుండిరి వారికిఅవకాశమీయబడునని కూడ అధ్యక్షులవారు చెప్పియుండిరి ఇట్టి ప్రతిఘటనకు ఏమాత్రము బలములేకుండ చేయుటకై, తీర్మానమును బలపరచుటకువచ్చిన శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు మహోద్రేకముతో అనర్గళవాగ్ధాటితో ఇదివరకెన్నడుగాని వారివలన వినియుండనంత మనోహరముగు స్వపక్షవిజయసాధనకై పూరితమగు ఉపన్యాసము చేసిరి. "ఆ త్యక్తవర్గ్య సోదరసోదరీమణులారా" అని వారుచేసిన ఉచ్చారణయే సభవారిమనస్సుల నన్నింటినితామ బలపరచవచ్చినతీర్మానమువైపు ఆకర్షించుకొనజాలునంతటి పటువుగానుండెను "ఈతీర్మానము మనపూర్వులు చేసిన పుణ్యకార్యములవంటిది దీనికిక్రొత్తగా రెకించినట్లయిన మనము హిందూమతమునకు మహోపకారముచేసినవారమగుదుము పెద్దపెద్ద నాయకులందరును హరిజనులను ఇంతకాలము నీచముగచూచినందుకు మనము ప్రాయశ్చిత్తము పెట్టుకొనవలెననుచున్నారు" అని రెడ్డిగారుచెప్పుచుండ సభాసదులందరు నిశ్శబ్దముగ ఆశ్చర్యపరులై వినుచుండిరి. ఉపన్యాసప్రారంభమందే శ్రీయుత రెడ్డిగారు ఈతీర్మానము ప్రతిఘటించుటకు కొందరు వచ్చియుండిరనియు వారలమాటలు సభాసదులువిని మోసపోవద్దనియుచెప్పి అసలువిషయమునకు దిగిరి

తిరువాన్కూరులో సుమారు ౧౦౦౦ దేవాలయములుగలవనియు, అనందు అనంతపద్మనాభిదేవాలయము మున్నగువాటిలోకి సవర్ణులతో పాటు ఇతరులనుకూడ రానీయవలెనని తిరువాన్కూరు మహారాజాగారు ఆజ్ఞప్రసాదించినందులకు వారిని ఆసేతుహిమాచల పర్యంతము అభినందించుచున్నారనిరి

పూర్వము ఆదిశంకరుడు స్నానముచేసివచ్చుచుండ చండాలుడు ఎదురురాగా శంకరుడు ఆతనిని దూరముగ పొమ్మనుటయు చండాలుడు అంటరానితనము అన్నిశరీరములందును సమానుడగుజీవునకు లేనేలేకుండగ శంకరులవారిమాట అవివేకయుతమైనదని చెప్పుటయు శంకరుడుఅందుపై తనతప్పునొప్పుకొని క్షమాపణకోరుటయు అనుగాథను రెడ్డిగారు ప్రస్తావించిరి తిరువాన్కూరు నందవారు ముగ్గురు గొప్ప మహాత్ములు అస్పృశ్యులనబడు కులములలో సంభవించిరనిరి తుదకు తీర్మానము నేకగ్రీవముగ నామోదించుటకై కోరి సభాసదుల కరతాళధ్వనులచే దిక్కులు పిక్కటిల్లుచుండ వేదికదిగిరి

శ్రీయుత బాజీకృష్ణారావుగారు ఉద్రేకముతో [illegible] కంపించుచు వేదికపైకి [illegible] ప్రవేశించుచు తీర్మానమును బలపరచిరి హరిజన సమస్యను పరిష్కరించి [illegible] [illegible] ఇవ్వాళ్లు [illegible] మాటలే చెప్పుచున్నావనిరి [illegible] సమస్యను పరిష్కరించనిచో [illegible] [illegible] [illegible]

రాఘవేంద్రాచారి [illegible] [illegible] [illegible] [illegible] "షేమ్ షేమ్" (అవమానము) [illegible]

లువేసిరి కొందరు "విరిక్ష ప [illegible] [illegible]" అని గొణుగుచుండ మరికొందరు "ఉండండ్రి వారిని వేదికనెక్కనివ్వు చున్నారు" అని అధ్యక్షులవారు కూడ టిక్కెట్టుచు [illegible] వేదికనెక్కిరి వారి ఉపన్యాసమున [illegible] మనను "షేమ్" అను సభికుల కేకలచే వినబడకపోయెను కానివారు శాంతముగానుపన్యసించిరి ఎవరినిగాని దూషించుటకూడలేదనిరి అధ్యక్షులవారు వారికి 3 నిమిషములమాత్రమే కాలమిచ్చినందున తమఆక్షేపణతెలుపుచు ముప్పైవేండ్లనుంచి వచ్చేసమస్య మూడునిమిషములలో తీర్మానము కొలాలదనిరి "హరిజనులు సుఖముగా ఉండవద్దని ఎవ్వరును చెప్పుటలేదు వీసనాతనుడును చెప్పుటలేదు కాని హరిజనులదేవాలయప్రవేశముచే వర్ణసాంకర్యము గల్గును కావున హరిజనులకువేరే దేవాలయములను కట్టవలయును" అని సూచించిరి "షేమ్" అను కేకలు ఎంతటికి అగకపోగా, వారు "మాటకషేమ్ అయితే నాని మూడుషేములు" అనిరి

వికలాచారిగారు (కొడంగల్) రాఘవేంద్రాచారిగారిని బలపరచి తీర్మానము ను ఎవరును ఆమోదించవలదని "షేమ్" అను కేకలమధ్య వేదికదిగిపోయిరి శ్రీయుత చిదిరెమఠంవీరభద్రశర్మగారు ఆక్షేపకులకు సమాధానమిచ్చుచు పరమతులకు ఎలాటిహక్కులు ఇస్తామో అంతకంటె నీచమైనహక్కులనుగాక ఎక్కువహక్కులనేమనము హరిజనుల కీయవలెనని సూచించిరి (శరణాగతులు) ప్రతిపాదించబడిన తీర్మానము మనరాష్ట్రములో దేవాలయములలోనికి హరిజనులరానిచ్చుటకై కోరుటలేదు గనుక తీర్మానమును అందరును ఏకగ్రీవముగ నామోదించవచ్చుననిరి

ఓట్లు

పిమ్మట సభాసదుల అత్యుత్సాహములో తీర్మానముపై ఓట్లు గైకొనబడినవి మొదట రాఘవేంద్రాచారిగారి పక్షమునకు ఎంతమంది అనుకూలురో విచారించుచుండ రాఘవేంద్రాచారిగారు తమఅభిప్రాయమును ఓటుకుపెట్టవనిలేదనిరి సభలోఎవరును వారిఅభిప్రాయమునకనుకూలముగ ఓట్లనీయలేదు అసలుతీర్మానమునకు అత్యధికసంఖ్యాకులు ఆమోదము తెలుపుటచే ఆమోదించబడినట్లు ప్రకటించబడెను

ఇంతటితో సుహాభ మూడవరోజు సమావేశము ముగిసెను

ఏన మార్కుళ్ళో నూ శ్రావణ
శేని భారతీయుని
ఏమనవలెను?
ఆకనిని భారతీయుడని
చెప్పవలెనా?

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN
The First Telugu Bi Weekly in Andhra Desa and the only Telugu Newspaper
for H.E.H The Nizam's Dominions.

వర్తకులకు
నిజాం రాష్ట్రమందు ఎనిమిది
జిల్లాలలోని అంధ్రులకు
మీ వర్తకాభివృద్ధికి
సాధనము గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol 11. | Thursday 31—12—1936 | No 65

కాంగ్రెసు అధ్యక్షునికి ఘనమగు స్వాగతము

ఎడ్ల రథములో ఊరేగింపు

హైదరాబాదు డిసెంబరు ౨౮ —

అఖిలభారత కాంగ్రెసు రేబదవమహాసభ సమావేశమగుటకు హైదరాబాదు అనునొక పల్లె గ్రామసమీపమున గల తోకప్రక్క చేనులో తిలకునగరమను నామకరణముచే నొకపట్టణము నిర్మింపబడినది. ఈమహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన పండిత జవహర్లాలుగారు నిన్న ఉదయము ౧౧-౩౦ లకు ఖాండ్వా స్టేషనుచేరి అచటి సమ్మానసంఘ పక్షమున పెక్కు వేలమంది ఘనమగు స్వాగత మొసగి తర్వాత అచట సిద్ధముగానుంచబడిన స్పెషల్ ట్రైనులో నెక్కి బయలుదేరిరి. స్పెషల్ ట్రెయిను వేగముగా బయలుదేరి .... గం ౧ కు చేరెను.



పండిత జవహర్లాలు నెహ్రూగారు

నవాడాలో స్వాగతము

అధ్యక్షులవారికై వేచుకొనియున్న చుట్టుప్రక్క గ్రామములస్త్రీలు పురుషులు బాలుర బాలికలు యువకులు వృద్ధులు స్పెషల్ ట్రెయిను రాగానే జయనినాదములు మిన్నుముట్టు .... చేసిరి. సమ్మానసంఘాధ్యక్షులగు శంకరరావు దేవుగారును .... స్వాగతమొసగి .... [illegible]

పుల హారములు ధరియుండిరి. నవాడా స్టేషను ద్వారమున కిరుప్రక్కల జండాలను ధరించి శాంతిసైనికులు నెహ్రూగారికి వీరోచితపద్ధతిని వందన మొసగిరి. యోధజనుల కుచితమగు పద్ధతిని వారు గంభీరముగా నిలుచుటచూచి దళాధిపతియగు పట్వర్ధన్ గారిని నెహ్రూగారు మెచ్చుకొనిరి. స్టేషనువద్ద జాతీయపతాకములతో నలంకరింపబడిన మోటారుకారులో మైలుదూరమందున్న గ్రామమునకు చేర్చి అచ్చట కొంతసేపు నుండిరి. అచటనుండి పెద్ద రథములో నాసీనులై ఊరేగింపు ప్రారంభింపబడెను. ఊరేగింపులో ప్రజల ఉత్సాహమునుచూడ తిలకునగరమునకు రథారూఢుడగు శ్రీపార్థసారథిస్వామినిచూచి భక్తులు తన్మయులై పులకాంకితులై ఆనందాశ్రుపూరితలోచనులై మనఃపూర్వక ప్రదక్షిణ నమస్కారాదుల నొనరించుట జ్ఞప్తికొచ్చుచుండెను.

ఆసమయమున నెహ్రూగారు పేలకొలది ప్రజలు తనపట్లచూపుచున్న అవ్యాజ ప్రేమపూరిత హార్దకృషిని ఆనందాశ్రుపూరితములగు నయనములు నిండుమైనకంఠముతో గలవారై, వారి సందేశమునకై ఆసక్తులైనను ఒక్కమాటైనను పలుకజాలకపోయిరి. ఊరేగింపు మందగమనముతో తిలకునగరమునకు బయలుదేరెను.

నెహ్రూగారికి మహాత్ముని స్వాగతమివ్వ వీలుపడలేదు

నెహ్రూగారు గం ౧౦ లవరకే తిలకునగరము చేరుదురని తెలిసి మహాత్ముడు స్వాగతమొసగుటకు తిలకునగర శిబిరమునకు వచ్చెను. అచట గం ౧౦ లవరకు వేచియుండిరి. కాని నెహ్రూగారు ..... వరకు ఆలస్యము జరిగియున్నందున మహాత్ముడు తనకుటీరమునకు చేరుకొనెను.

౨౦౦ హారతులు

నెహ్రూగారు ఊరేగింపురథముతో తిలకునగరు ద్వారమునకు గం ౧౨-౩౦ లకు చేరిరథము నుండి దిగుటతోనే ౨౦౦మంది దేశసేవికలు బృందముగా నన్నాయిమేళము లమధ్య పసుపు .... [illegible]

అతడు నెహ్రూగారికి పరిచయపరచిరి. ఏర్పాటులను గురించి నెహ్రూగారు విపులముగా తెలిసికొనిరి.

పోపుగారు శాంతిస్థాపనకై ప్రకటించిన సందేశము

పోపు పయస్ XI గారు బ్రాడ్కాస్టు ద్వారా క్రిస్టమస్ పండుగదినమున ఒక సందేశము నొసగిరి.

"భగవంతుని శాసనముపట్ల మానవకోటికి క్రైస్తవమతమును పీడించుచున్నట్టి కొన్ని వైపరీత్యములు ఏర్పడినవి. మానవకోటిని ఆవరించియున్న ఈ ఆపదవల్ల ప్రపంచమునందలి "కాథలిక్" మతానుచరులు నాకుమరింత ఆప్తులైనట్లు తోచుచున్నది. భగవంతుని నిర్ణయమునకు విరుద్ధమగువిధమున మానవకోటికి శత్రువులని వారు ఘోరమగు దౌష్ట్యమునకు గడంగుచున్నారు. స్పెయిను దేశమున సివిల్ యుద్ధము యిదివరకు చెలరేగుచునేయున్నది. ఈయుద్ధము సందర్భమున రెండుపక్షములవారు తీవ్రమగు ద్వేషభావములను ప్రకటించుచు మానవులకు సిగ్గు కలుగజేయునట్టిదారుణ కృత్యములను గావించుచున్నారు. ప్రపంచమునందలి విధ్వంసన శక్తులన్నిటిని కేంద్రీకరించి ప్రపంచముపైన వానిని ఉపయోగించుటకు మానవకోటికి శత్రువులనదగినవారు సంకల్పము గావించుకొనినట్లు తోచుచున్నది. ఐరోపాఖండమునందును, ప్రపంచమునందలి యితరదేశములయందును ఈ విషాదనాటకము ప్రదర్శింపబడునని భయము కలుగుచున్నది. ఐరోపాఖండమునకును క్రైస్తవ నాగరకతకును యిది గొప్ప హెచ్చరికతో చూపుచున్నది. నాస్తిక సిద్ధాంతము, కమ్యూనిష్టు సిద్ధాంతము ప్రపంచమున వ్యాపింపజేయుటకు ఆధునిక నాగరకతను సంరక్షింపవలయునని సంకల్పము గలవారుకూడ కార్యవిధానమునందు దుష్టమగు సాధనముల నుపయోగించుచు ప్రపంచమునందలి నివసించు జనులకు మరింత తీవ్రమగు బాధలు కలుగజేయుచున్నారు.

కావున ప్రపంచమునందలి అన్ని దేశములవారు స్థిరమగుశాంతిని స్థాపించుటకై సంకల్పించుకొనవలయునని హితవొసంగుచున్నాను. స్థిరమగు శాంతి ఏర్పడినగాని పవిత్రమగు జీవితము న్యాయములు స్థాపింపబడవు. ప్రస్తుతము స్పెయిను దేశము గొప్పవిపత్తునందు మునిగియున్నది. ఈకారణమువల్లనే నాకు స్పెయిను ఆప్తులైనది. స్పెయిను క్షేమమునకు ప్రార్థనలు సలుపుచున్నాను."

తిరువాన్కూరు మహారాజుగారి స్మారక స్థాపనమునకు బిర్లాగారి వేయి రూపాయలు

తిరువాన్కూరు మహారాజాగారు హరిజనుల దేవాలయప్రవేశము విచ్చుప్రకటనమును చేసినందులకై వారిస్మారకార్థము ఏదేని నెలకొల్పుటకును మహారాజాగారి శిలావిగ్రహమును ప్రతిష్ఠించుటకును తిరువాన్కూరు ప్రజలుతీర్మానించి విరాళములకొరకై విజ్ఞాపనమును గావించియుండిరి.

అఖిలభారత హరిజన సంఘాధ్యక్షుడగు జి. డి. బిర్లాగారు మహారాజుగారి శిలావిగ్రహమును సంస్థాపనము చేయుటకై తమ వేయిరూపాయల విరాళమును తిరువాన్కూరు సంస్థాన .... ఎ. రామస్వామిఅయ్యర్ గారిపేర బంపిరి.

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧-౦-౦
ఇతరులకు	,,	,,	౨-౦-౦

? ? ?

నిజాంరాష్ట్రములో ప్రభుత్వ పద్ధతి యెట్టిది?
బాబెహుకూమతన నేమి?
మాల్గుజారీ మున్నగు కచ్చేరిల వ్యవహార మెట్టిది
సర్ఫెఖాసనగా ఏది?
రెసిడెన్సీ చరిత్ర విన్నారా?
జాగీర్లు పాయగా సంస్థానముల సంగతి తెలియునా?
రాష్ట్రజనాభా, విద్యాస్థితి శాసనసభ కేయేల సర్వవిషయము మీరెరుగుటకై

ఎరుగుతున్న

"నిజాంరాష్ట్రపరిపాలనము" చదువుడు

౧౦౦ పటి — ... అణాలె

.... ములో ... [illegible]